స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు:- ఎస్. నరోత్తమరెడ్డి ఎం.ఏ

నంపుటి 15 • సంచిక 335 • హైదరాబాద్ 26-12-62 బుధవారం • 6 పేజీలు 7 నయాపైసలు

తరచుగా సబర్బన్ రైళ్ల రద్దు

హైదరాబాద్, డిసెం 26

సికింద్రాబాద్ ఫలక్‌నుమా లైనుపై తరచుగా సబర్బన్ రైళ్ళు రద్దుచేయడం జరుగుతున్నది. ఈ సబర్బన్ రైళ్ళ రద్దు కనీసం వెంకు వాడుమార్లయినా తప్పడంలేదు. ఈ రద్దువల్ల కష్టపడుతున్న అదనపు ప్యాసెంజర్లు ప్రయాణీకులు సికింద్రాబాదులోని సెంట్రల్ రైల్వే అధికారులకు జరగ మెమొరాండాన్ని అందజేశారు. రైళ్ళ రద్దు చేయరాదని కోరారు.

నేపాలో అపజయాలపై పరిశీలన ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెం 26

ఉత్తర్వు నేపాలో చైనీయులతో జరిగిన పోరాటముపై భారత పరిస్థితుల్యము అవలోకనతో పార్లమెంటు ప్రారంభించింది. రక్షణ మంత్రాలాంగం మరియు సైనిక పరిపాలన శాఖాధికారులు నేపాలోని అగ్రగామి ప్రాంతాలలోగల సైనిక అధికారులు మరియు ఇతర సైనిక కమాండర్ల పరిశీలించి అవసర సమాచారాన్ని సేకరిస్తారు. ప్రస్తుత ఈ సమాచారాము అంతా సేకరించటంకు తుదిరిపోర్టు సిద్ధము చేయబడుతుంది.

ముందు షరతులు లేకుండా అన్ని వివాదాంశాలపై చర్చలు

యూనివర్సిటీల్లో బోధనభాషగ హిందీ

ప్రాంతీయ భాషలనలే పనికిరావని
శ్రీ ఎస్. హెచ్. భగవతి ప్రసంగం

అలహాబాద్, డిసెం 25

పాఠశాలలంగా యూనివర్సిటీలలోనూ ముఖ్యంగా వ్యాయచట్టాలకు సంబంధించిన విద్యాధికారంగంలోనూ ప్రాంతీయ భాషలుబోధనాభాషలుకానీయరాదని కాశీ-హిందూవిశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ శ్రీ ఎస్. హెచ్. భగవతి నేడు పేర్కొన్నారు.

అఖిల భారత లా టీచర్ల మహాసభను ప్రారంభిస్తూ శ్రీ భగవతి ప్రాంతీయ భాషలే యూనివర్సిటీల్లో బోధనాభాషలయ్యేట్లయితే దేశంలో వివిధ ప్రాంతాలందున్న విశ్వవిద్యాలయాల మధ్య ఆచార్యులు గాని విద్యార్థులు గాని ఒక యూనివర్సిటీ నుండి మరో యూనివర్సిటీకి వెళ్ళే అవకాశమే ఉండబోదన్నారు.

యూనివర్సిటీల్లో ప్రాంతీయ భాషల ద్వారా బోధన జరిపించడం వల్ల దీర్ఘకాలే నేడు భలికాల్ని తొలగించానికి ఇంగ్లీషును, హిందీని సెకండ్ లాంగ్వేజిగా ఎంత నిర్బంధ పఠనీయం చేసినా లాభం ఉండదని కూడా శ్రీ భగవతి పేర్కొనారు.

అన్ని యూనివర్సిటీలు ఒకే స్థాయిలో విద్యను గరపుతూ ప్రాంతపు ఆలోచ్యుడైనా ఏ యూనివర్సిటీలోనైనా సైనిక స్థాయిలో విద్యాబోధన జరపడానికి అనువుగా అధికార భాషగా యూనివర్సిటీల్లో బోధనాభాష చేయాలి అని శ్రీ భగవతి కోరారు.

కనీసం వ్యాయశాస్త్రానికి సంబంధించినంతవరకైనా అన్ని యూనివర్సిటీలు ఇంగ్లీషునో లేదా దేవనాగరి లిపితో హిందీనో బోధనా భాషగా వినియోగించాలని ఆయన సూచించారు. ఎంత గొప్పగా సువర్ణమైన భాష అయినా యూనివర్సిటీలలో బోధనా భాషగా ప్రాంతీయ భాష పనికిరాదని ఆయన తెలిపారు.

మూడేళ్ళ ఎల్. ఎల్. బి. డిగ్రీ కోర్సును ఆయన సూచించారు. దీని వల్ల కేవలము డిగ్రీకోసమే చదివేవారు, లాంపిటిటిక్ పరీక్షలకుకూర్చోదలిచినవారు కాంక్షేపానికి ఈ పరీక్షకు హాజరవుతూండే తత్వమూ తగ్గగలదని ఆయన ప్రస్తావించారు.

రాష్ట్రాల వార్షిక ప్రణాళికలు

ప్లానింగు కమిషన్ పరిశీలన

న్యూఢిల్లీ, డిసెం 25

మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్‌లు 1963-64 వార్షిక ప్రణాళికల ప్లానింగ్ కమిషన్ విన్న చర్చించింది.

ఈ సమావేశానికి కేంద్ర కార్మిక ఉద్యోగ కల్పన మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షత వహించారు. కమిషన్ కార్యక్రమాల పలహారులు ఈ రాష్ట్రాలకు వెళ్ళి వారి కార్యక్రమాలకు తుదిరూపు ఇవ్వడములో తోడ్పడగలరు.

మన సైనికుల కోసం పొదుపు చేయండి జాతీయ రక్షణ పత్రాలలో పెట్టుబడి పెట్టండి

నేడే రావల్పిండికి భారత ప్రతినిధి వర్గ ప్రయాణం

ఢిల్లీకి ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌ను అహ్వానించే సంకల్పం

న్యూఢిల్లీ, డిసెం 25

ఈ నెల 27 న రావల్పిండిలో ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య మంత్రుల స్థాయిలో ప్రారంభమయ్యే సంప్రదింపులందు పాల్గొనడానికి భారత ప్రతినిధివర్గం రేపు ఉదయం ప్రత్యేక విమానంలో వెళ్లుతున్నది.

కేంద్ర రైల్వేల మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ నాయకత్వంలో వెళ్లే ఈ ప్రతినిధి వర్గంలో వై. డి. గుండావియా, బి. ఎల్. శర్మ (విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖలోని కాశ్మీర్ వ్యవహారాల స్పెషల్ ఆఫీసర్) జి. పార్థసారథి పాకిస్తాన్‌లోని భారత హైకమిషనర్ కలరు. రేపు మధ్యాహ్నం సర్దార్ స్వర్ణసింగ్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌ను కలుస్తారు. ఆ తర్వాత రెండు దేశాల ప్రతినిధి వర్గాల సంప్రదింపులకై అనుసరించే పద్ధతిని గూర్చి ప్రాథమిక సంభాషణలు జరుపుతాయి. అసలు సంప్రదింపులు గురువారం ప్రారంభమవుతవి.

ఈ సంప్రదింపులలో పాక్ ప్రతినిధి వర్గానికి పరిశ్రమలు వహించు సంవదల మంత్రి జి. ఎ. భుట్టో నాయకత్వం వహిస్తారు.

భారత ప్రతినిధివర్గం ఈసంప్రదింపులలో ఎట్టి తొలి నిర్ణయాలు చేసుకొని పాల్గొనడం లేదు. పాకిస్తాన్ ప్రతినిధి వర్గం మారించే యే ప్రతిపాదనలైనా పరిశీలించగలదు; చర్చకు అంగీకరించగలదు. అలే ఒక విషయం మాత్రము స్పష్టం. పాక్ ప్రతినిధివర్గం ఈసంప్రదింపుల కొనసాగించడానికి ముందుగా కాశ్మీర్ సమస్యనే చర్చించాలని పట్టు పెట్టరాదు. కాశ్మీర్ సమస్య చేపట్టాలి కష్టంగామారింది. కాశ్మీర్‌లో ప్రస్తుత వ్యవస్థకు యేమాత్రం భంగం కలగించనా పూర్తి ఉపఖండములోనే తీవ్ర పరిణామాలు యేర్పడక తప్పవు. ఈ సమస్యకు సరైన సమంజసమయిన పరిష్కారాన్ని వెదకడంకు ఉభయులూ పాటి, సంప్రదింపుల కొనసాగించాలి.

ఇట్టి సమావేశాలు కొనసాగడానికి ముందుగా పాకిస్తాన్‌లో జరిగే భారత వ్యతిరేక భారతవిద్వేష ప్రచారము తుదముట్టింప బడాలి. పాక్ ప్రతినిధులు కాయకులు ఇట్టిమార్పును తేవాలిగాని ఉభయదేశాల సంప్రదింపుల విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించరాదు. అప్పుడే సంప్రదింపులకు అనువగువాతావరణం సృష్టించబడుతుంది. ఉభయ ప్రతినిధివర్గాలు అందువల్ల తొలత ఈ అంశాన్ని చర్చకు తీసుకోవచ్చును. రెండవది భారత ప్రతినిధివర్గం పాక్ అధ్యక్షులు అయూబ్‌ఖాన్‌ను త్వరలో భారతదేశానికివచ్చి ప్రధాని నెహ్రూతో సంప్రదింపుల జరుపవలసిందిగా కోరగలదు.

పాకిస్తాన్‌తో జాన్ ఫెడరేషన్‌ను ఏర్పరచుకోవాలనే ప్రతిపాదనను భారతదేశంనేడే ప్రశ్నే లేదని విదేశ వ్యవహారాల మంత్రాంగ ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఒక విదేశ పత్రికా విలేకరికిఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని నెహ్రూ కాన్ ఫెడరేషన్‌నుగూర్చి తేవిన ప్రస్తావనను వివరిస్తూ ఈ ప్రతినిధి ఇటీవల పాక్ సంప్రదింపులకై ముందు సమావేశం ఉండలేదన్నారు. ప్రధాని నెహ్రూ స్వతంత్ర దేశాలు ఒకే ఫెడరేషనుగా ఏర్పడటం జరుగుతూ ఉంటుందని భారతదేశం తన స్నేహాన్ని సహృదయతను ప్రకటించేందుకు పాకిస్తాన్ కోరేటంలో కాన్ ఫెడరేషనుగా రూపొందించడానికి గూడా సిద్ధపడగలదని తెలిపారని ఈ ప్రతినిధి వివరించారు.

కాశ్మీర్‌పై జఫరుల్లా ఖాన్ పాతపాట

దీర్ఘ కాలం అపరిష్కృతంగా ఉంచుతే సాయుధ ఘర్షణకు దారితీయ వచ్చును

కరాచి, డిసెం 25

కాశ్మీర్ సమస్యను దీర్ఘకాలం అపరిష్కృతంగా ఉంచితే సాయుధ ఘర్షణకు దారితీయ వచ్చని జఫరుల్లాఖాన్ ఒక ప్రెస్ ఇంటర్వ్యూలో భారతదేశం ఇప్పటివరకు ఈ సమస్యా పరిష్కారానికి తుదుర్కతను చూపడములేదని "ఆదుగనున్న ఇండియా-పాకిస్తాన్ మంత్రులస్థాయి సంప్రదింపులు" భారతదేశములో కాన వస్తున్న ఇటీవలి ధోరణిని వెల్లడిస్తున్నదని అన్నారు.

డిసెంబర్ 27 న రావల్పిండిలో ప్రారంభమయ్యేనున్న ఇండియా-పాకిస్తాన్ సంప్రదింపులగూర్చి పత్రికా ప్రతినిధి ప్రశ్నించగా ఆయూబ్ ఖాన్ అభిప్రాయమే తమ అభిప్రాయమన్నారు. ప్రసిడెంటు ఆయూబ్‌ఖాన్ ఆలోచనాన్ని వ్యక్తము చేస్తున్నారనగా మేమూ అంతే నన్నారు. మీ దాక ఈ సంప్రదింపుల సందర్భంగా మేవా అని అనగా, తమకు తెలియదు అన్నారు. మీరు ఢిల్లీగూడా వెళ్ళుతారా? అన్న ప్రశ్నకు ఆవిధముగా పాక్ ప్రభుత్వము ఆదేశిస్తే వెళ్ళాల్సే ఉంటుందన్నారు.

నిన్న జఫరుల్లాఖాన్ ఇక్కడికి రాకానే పాక్ విదేశాంగశాఖ అధికారులతోను ఉన్నతాధికారులతోను సంప్రదించారు.

దేశవ్యాప్తంగా పి.ఎస్.పి-సోషలిస్టు పార్టీల లీనీకరణ

భారత్‌పూర్ సభలో సోషలిస్టుపార్టీ ప్రధానముగా ఆలోచించాలని శ్రీ గోరే విజ్ఞప్తి

పూనా, డిసెం 25

పూర్తిగా ప్రజా సోషలిస్టు పార్టీ, సోషలిస్టు పార్టీలు దేశవ్యాప్తముగా లీనమైపోయి దేశపక్షంగా యేర్పడాలని ప్రజాసోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎం. గోరే నేడన్నారు.

ఈ లీనీకరణ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యం లభించాలని కూడా ఆయన కోరారు.

భరత్‌పూర్‌లో సోషలిస్టు పార్టీ వార్షిక మహాసభలు జరుగనున్నాయి. అందులో ఈ లీనీకరణకు ప్రాధాన్యమివ్వాలని ఆయన సూచించారు.

సోషలిస్టుపార్టీలోకి మారే కార్మికులకు శ్రీ ఎస్. ఎం. గోరే ఒక విజ్ఞప్తి చేస్తూ ఈవిషయం శీఘ్రంగా ఆలోచించాల్సిందిగా సూచించారు. ఉత్తర ప్రదేశ్‌లో కార్యాచరణ ప్రారంభమయిన ఈ పి.ఎస్.పి.. సోషలిస్టుపార్టీల లీనీకరణ కృషి ఎల్లెడలా అభ్యర్థించవలసినదిగా అంశం గమనించాలని కూడా ఆయన వారిని కోరారు.

ఉభయపార్టీల జాతీయ నాయకులు యీ లీనీకరణ వ్యవహారానికి అధిక ప్రాధాన్యమిచ్చి తగు చేయనిలో ఆలోచించి సరైన నిర్ణయాలకురావాలని శ్రీ గోరే అన్నారు.

ఇందులోపం ఉభయ పార్టీల జాతీయ కార్య వర్గాలుగాని ఆచార్య వర్గాలు ప్రతినిధులుగాని త్వరలో సంయుక్తముగా సమావేశమై సమాలోచనలు జరపాలిందిగా శ్రీ గోరే సూచించారు. తమ తమ పాలనీ ప్రకటనలు చేస్తూ కూర్చొని జాలయాపన చేయరాదనీ సోషలిస్టుపార్టీ భరత్‌పూర్ సమావేశం ఇందుకై తగుకృషి చేస్తుందని ఆశిస్తున్నానని శ్రీ గోరే పేర్కొంటారు.

అస్సాం రెడ్‌క్రాస్ శాఖకు 20 వేలు విరాళం

గౌహాతి, డిసెం 25

వైద్యారోగ్యశాఖ మంత్రివల్ల ప్రస్తావన ప్రకారం నవోదయం అందజేసినిమిత్తం భారత రెడ్‌క్రాస్ సంస్థ అస్సాం శాఖకు అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. సి. లాలిపో 20 వేలు విరాళంఇచ్చారు

యజ్ఞంలో రు. 3700 రక్షణ నిధి వసూలు

మారన్, డిసెం 25

గత వారం పర్తి జాలూకాలోని మోటావగనిపా అనుబోట శ్రీ అఖండానందజీ మహారాజ్ నిర్వహించిన యజ్ఞం సందర్భంగా జాతీయ రక్షణ నిధికి రూ. 3700 వసూలైంది. ఈ యజ్ఞానికి చుట్టు పట్ల గ్రామాల అధికారులు రైతులు హాజరయ్యారు.

గుంటూరు బహిరంగసభలో ముఖ్యమంత్రికి లక్షా 63 వేల రక్షణనిధి సమర్పణ

గుంటూరు, డిసెం 25

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి నిన్న సాయంత్రము ఇక్కడ బహిరంగసభలో ప్రసంగించిన అనంతరము జాతీయ రక్షణనిధికి తమ తమ విరాళాలుగా-నగదు, చెక్కులు, బంగారు ఆభరణాలు అందజేయడానికి ప్రజలు కాయలుతీరి వచ్చారు.

ఈ ప్రజాసందోహం తమతమ విరాళాల్ని ముఖ్యమంత్రికి అందజేయడానికి మొత్తం గంటపేపు పట్టింది

ఈ మొత్తం విరాళాలన్నీకూడా నగదు రూపంలో ఆరువేలు, చెక్కుల రూపంలో 7 వేలు, బంగారురూపంలో 8.0 గ్రాములు నిన్న టి సభలో చేకూరాయి.

గుంటూరు రక్షణ సమితివారు ముఖ్యమంత్రికి అతన్నర్పణరూపాయల విలువగల చెక్కును రక్షణనిధికై సమర్పించారు.

దేశానికిఎదురైన సమస్యలన్నిటినీ మన స్వాతంత్ర్యాన్ని మరం విలువ చెట్టుగో దాటకి పాడుకున్న యీ మహా యుద్ధం లో గుంటూరువారి పరిశుద్ధ సూర్యాంశలో తమ కూడా సహాయాన్ని అందిస్తామని శ్రీ సంజీవరెడ్డి సభలో విన్నవించారు.

బ్యాంకింగ్ నిల్వల తగ్గుదల

న్యూఢిల్లీ, డిసెం 25

బాంకు చెక్కుల ప్రకారం భారతదేశపు బ్యాంకింగ్ నిల్వలు రు. 97.01 కోట్లు ఉన్నాయి.

గత సంవత్సరము డిసెంబర్‌లో యీ బ్యాంకింగ్ నిల్వలు రు 162.82 కోట్లవరకూ కలవు.

భారత్ స్కౌట్స్ గైడ్స్ జిల్లా ర్యాలీ

హైదరాబాద్, డిసెం 25

భారత్ స్కౌట్స్ మరియు గైడ్స్ జిల్లా ర్యాలీ ఈ నెల 27 వ తేదీ సాయంత్రము 4 గంటలకు నారాయణగూడ లేదా మెహదీపట్నం స్కూలులో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి వారు కమిషనర్ విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ముఖ్యఅతిథులుగా పాల్గొంటారు.

ఇంగ్లీలో 108 మంది యుద్ధఖైదీల విడుదల

ఈ నెల 28వ తేదీన

న్యూఢిల్లీ, డిసెం 25

రైజా రెడ్‌క్రాస్ సొసైటీ మరో 528 మంది భారత యుద్ధఖైదీల పేర్లు భారత రెడ్‌క్రాస్ సొసైటికి పేరు తెలిపింది.

ఇంతకుముందు 927 యుద్ధఖైదీల పేర్లు రైజా తెలిపింది. ఇంగ్లీలో యీ నెల 28 న 108 మంది భారత యుద్ధఖైదీలు అప్పగింతకుకు వారని గూడా తెలుపబడింది. వీరిలో ఇద్దరు గాయపడిన సైనికులున్నారు.

దక్షిణ ప్రాంతీయమండలి సమావేశం

మద్రాస్, డిసెంబర్ 25

దక్షిణ ప్రాంతీయ మండలి కన్యాకుమారిలో ఈనెల 30 వ సమావేశమవుతుంది. పూర్వం తెలిపినటుల యీ మండలి సమావేశం రెండురోజులకుకాదు. కేంద్ర హోంమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి డిసెంబర్ 29 వ ఢిల్లీ నుండి కన్యాకుమారికి బయలుదేరారు.

అస్సాం రాష్ట్రానికి సోవియట్ ట్రాక్టర్లు

షిల్లాంగ్, డిసెం 25

అస్సాంలో వ్యవసాయోత్పత్తిని పెంపొందించేందుకు దాన్ దరలకు ట్రాక్టర్లు సరఫరా చేస్తామని భారతదేశంలోని సోవియట్ ట్రేడ్ కమిషనర్ చేసినప్రతిపాదనను అస్సాంప్రభుత్వం ప్రస్తుతం పరిశీలిస్తున్నది. ఈవిషయం వారాన్ని నేడు అస్సాం వ్యవసాయ మంత్రి మెయినుల్ హాక్ వెల్లడించారు.

ప్రధాని నెహ్రూతో కరచాలనం

నవగ్రామ్, డిసెం 25

ప్రధానినెహ్రూతో సందర్భానికి 20 మైళ్లు నడచి వచ్చిన 60 సంవత్సరాల వృద్ధుడు ప్రధానితో కరచాలనం చేసేభాగ్యం అభించింది.

ఆచార్య భావేతో ప్రధాని సమావేశం

ఐక్యంగా గ్రామాలుండటమే దేశానికి బలమని ప్రధాని వివరణ

నవగ్రామ్, డిసెం 25

నేడు ప్రధాని నెహ్రూ ఆచార్య వినోబాభావేతో గంటన్నర పేపు సంభాషణం జరిపారు. ఈ సమావేశములో ఇతరు తెవరూ పాల్గొనలేదు.

ప్రధాని వినోబాభావేను కలుసుకున్న విదన జిహారంగనభలో మాట్లాడుతూ తాను చాలా కాలముగా ఆచార్య భావేను కలుసుకోదలచామని చాలా అంశాలు చర్చించి వారి సలహా తీసుకోవాలను కున్నామని చెప్పారు. ప్రధానినెంట ఇక్కడికి వచ్చిన పశ్చిమ బెంగాల్ గవర్నర్ మిస్ పద్మజా నాయుడు ముఖ్యమంత్రి పి. సి. సేన్, శ్రీమతి ఇందిరాగాంధి పాల్గొన్నారు.

నెహ్రూ తమప్రసంగంలో రైజా జరిపిన దురాక్రమణను ప్రస్తావించి ఇది చాలా దురదృష్టకరమైన విషయమన్నారు. అన్ని విధాలా మనము మన మాతృభూమిని రక్షించుకోవాలని దురాక్రమణను సహించరాదని అన్నారు పీటి.

రైజా దురాక్రమణను శాంతియుతంగల మనదములో సందేహం లేదని ప్రశ్నలు అధికంగా అడిగారాని వస్తాయని ఆయుధాలను ఉత్పత్తి చేయడంలో తోడ్పడాలని చెప్పారు. కష్టించి పనిచేసే ప్రశ్నలు దారిద్ర్యాన్ని పారద్రోలాలని ఇది ప్రజల శక్తియని అన్నారు అత్యంగా గ్రామం ఉంటేనే దేశం బలియంగాఉంటుందని నెహ్రూ అన్నారు.

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్

హైదరాబాద్, డిసెం 25

మధురై నుండి న్యూఢిల్లీ వెళ్లుతూ శేగం పేట విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ నేటి మధ్యాహ్నం కొద్దిసేపు ఆగారు.

జనవరి 10న ఢిల్లీకి శ్రీమతి సిరిమావో రాక

కొలంబో, డిసెం 25

ఈ నెల 27వ తేదీ ఉదయం సిలోన్ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారు నాయకే పెకింగుకు బయలుదేరుతున్నది. ఇండియా-చైనా సరిహద్దు వివాదంపై కొలంబోలో జరుగబోయే సమావేశానికి ఆసియా రాష్ట్రాల ప్రతిపాదనల కై నెహ్రూప్రధాని నెహ్రూకు అందజేస్తుంది. వీరు పెకింగులో జనవరి 9వ తేదివరకుంటారు. ఢిల్లీకి జనవరి 10వ తేదీన చేరుతారని ప్రధాని నెహ్రూకు ఆ ప్రతిపాదన అందజేయగలరు. శ్రీమతి బండారు నాయకే వెంట వారి పార్లమెంటరీ కార్యదర్శి హెచ్. ఎస్. దియాస్ బండారు నాయకే ఉంటారు. వీరు ఇద్దరు ఢిల్లీనుండి జనవరి 15వ కొలంబోకు చేరుకుంటారు.

భారత జవాన్లకై వెయ్యి డాలర్ల విరాళం

కొలంబో, డిసెం 25

పార్లమెంట్ స్పీకర్ తాను కూడ చెట్టిన మొత్తం వెయ్యి డాలర్లను నేపాలో పోరాడిన భారత జవాన్ల సహాయార్థమై ఇండియాలోని యు. ఎస్. రాయబారి జాన్ కెన్నెత్ గాల్‌బ్రెత్ వేర పంపారు.

1857లో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా

భారతదేశంలో జరిగిన విప్లవ సమయంలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మొగల్ వంశీకుల తుది రాజుబహదూర్ షా జాఫర్ శతాబ్ద్యుత్సవం ఇదారోజ అడ్రియాటిక్ ఉర్దూ తదితర సంస్థల ఆధ్వర్యంలో నేటి సాయంత్రం 5-30 గంటలకు రవీంద్ర భారతి థియేటర్‌లో జరుపబడుతుంది.

ఇండియాపై చైనా దాడికి కుంటి సాకు

లండన్, డిసెం 25

ఇండియా తమపై దాడి చేయనున్నదని తలచి తామే భారతదేశంపై దాడిని జరిపినటులు చైనీయులు తమతో చెప్పారని జాన్ లాంగ్ అంతర్జాతీయ కమిషన్ మాజీ లోకల్ మెంబర్ మాల్కం మాగ్డోనాల్డు గతరాత్రి తెలిపాడు.

కాన్యాప్రతిపాదిత గవర్నర్ అగు మాగ్డోనాల్డు ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో పైవిషయాన్ని తెలుపుతూ ఇందులో ఎంత నిజమున్నదో తమకు తెలియదన్నారు. భారతదేశంపై జరిగిన దాడి భారతప్రజల ఐక్యతనేపెంచిందానిఅది భారతప్రభుత్వవిధానాన్ని మార్చగలుగలేదు అని అన్నారువీరు.

రుమేనియా నుండి డ్రిల్లింగ్ యంత్రాలు

న్యూఢిల్లీ, డిసెం 25

రు. 75 లక్షల విలువగల డ్రిల్లింగు యంత్ర పరికరాలు కొనేందుకు రుమేనియాతో ఇండియా ఆయిల్ మరియు ఖనిజవాయువు కమిషన్ నిన్న వొక ఒప్పందాన్ని చేసుకున్నది. 1962 లో భారతదేశం రుమేనియా నుండి రు. 200 లక్షల విలువ తేపే డ్రిల్లింగ్ యంత్రసామాగ్రిని కొన్నది.

వరంగల్ జిల్లాలోని గ్రామపంచాయతీలు

హైదరాబాద్, డిసెం 25

వరంగల్ జిల్లాలోని గ్రామపంచాయతీల పదవీకాలం 1963 డిసెంబర్ 31 వరకు పొడిగించబడింది.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం

హైదరాబాద్

జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 1963 వరకు

మూడు హెల్త్ ఇన్‌స్పెక్టర్ల ఉద్యోగాలకై దరఖాస్తులు కోరబడుతున్నవి. ఈ ఉద్యోగాలు కాంట్రాక్టుమైనవి. ప్రదర్శన ఉండు పదిహేడు దినములకు మాత్రమే ఇవి పరిమితములు. వేతనము రు. 120 ఇవ్వబడుతుంది. కాంటరీ ఇన్‌స్పెక్టర్ల పరీక్షలో ప్యాసయిన లేక ఫేలయిన అభ్యర్థులు పూర్తి వివరములు తెలుపుతూ దరఖాస్తు పెట్టుకోవచ్చును. దిగువవారికి దరఖాస్తులు 30-12-1962 మధ్యాహ్నంలోగా చేరవలెను. అదేరోజు 5 గంటలకు అభ్యర్థుల ఇంటర్వ్యూ జరుగుతుంది.

గౌరవ కార్యదర్శి
ఎగ్జిబిషన్ సొసైటి

(Ex 68-10)

ఫోను: 1259 గ్రాము: ప్రెసిషన్

దుర్గా డీసెల్ హౌస్ (రిజిస్టర్డు)

మైకో-బాష్ సర్వీస్ ఏజెంట్సు

గోపాలరెడ్డి రోడ్ : : విజయవాడ-2.

పెర్కిన్స్	ఫోర్డ్సన్	పెట్టర్
లెంబ్	ఫెయిర్‌బాంక్స్	లిస్టర్
లేలెండ్	డేవిడ్ బ్రౌన్	[illegible]
మెర్సిడీస్	[illegible]	నేపియర్

[illegible] యంత్రములపై [illegible] ఆటోమోటివ్ ఇంజనీరు వద్ద [illegible] యబడును.

మైకో-బాష్ ఎలక్ట్రికల్ పార్టులు, బాటరీలు, [illegible] మరియు ధరలకు లభించును

Your drink tastes better in...

అంటువగలాంలో, గారకు స్థలాలు:

18. మ్యూ రాజ్ కమల్ హోటల్ అండ్ బార్, నారాయణగూడ హైదరాబాద్; 14. కాశీకమల్ హోటల్ అండ్ బార్, ఉస్మాన్ గంజ్ హైదరాబాద్; 15. మ్యూ [illegible] బార్, బాగ్‌లింగంపల్లి హైదరాబాద్; 16. పూనమ్ 5 స్టార్స్, బాగ్ లింగంపల్లి హైదరాబాద్; 17. రంజాన్ కేమల్ హోటల్ అండ్ బార్, స్టేషన్ రోడ్ సికింద్రాబాద్, 18. ఎం పైర్ బార్, జవహర్ స్టేషన్ సికింద్రాబాద్.

కటాంగా సైనికుల కాల్పులకు సమితి నిరసన

మాయిసీ చెప్పాలని పోంబేకు లేఖ

ఎలిజబెత్‌విల్, డిసెం 25

నిన్న ఉదయం కటాంగా సైనిక దళాలు జరిపిన కాల్పులపట్ల ఇక్కడి సమితి కేంద్ర కార్యాలయాధికారులు ఆక్షేపణ తెలిపారు. లుమంబాషాలోని కటాంగా సైనికులు సమితి దళాలకు చెందిన ఎథోపియన్ సైనికుల మధ్య నిన్న ఉదయం కాల్పులు జరిగినపుడు సమితి దళాలు రెండు కాల్పులు జరుపలేదని సమితి అధికార ప్రతినిధి ఒకరు తెలియచేశారు. ఈ సంఘర్షణలో గాయపడ్డ ఎథోపియన్ సైనికులు ఆస్పత్రిలో చేర్చబడ్డారని ఆయన చెప్పారు.

ఎథోపియన్ సైనిక దళాలపై జరిపిన కాల్పులకు ఎలిజబెత్‌విల్‌లో నిన్న సమితికి చెందిన హెలికాప్టరును కటాంగా గెండర్ మెరీ కూల్చుటపట్లను సమితి కటాంగా అధ్యక్షుడు మొయిసీషోంబేకు తీవ్రమైన నిరసన తెలిపింది.

హెలికాప్టరు కూలుటవల్ల గాయపడ్డ రీగురు ప్రయాణీకులలో భారత తెప్పిచెట్టుకూడా వున్నాడని ఆయన ఆస్పత్రిలో గాయాలవల్ల మృతిచెందాడని యు.ఎన్. ప్రతినిధి తెలిపాడు.

గాయపడ్డ మిగతా రీగురి పరిస్థితి ఆందోళనకరముగా వున్నదని ఆయన పేర్కొన్నారు. కటాంగా సైనికులు జరిపిన కాల్పుల వల్ల హెలికాప్టరు దెబ్బతినకపోయినప్పటికీ అది బలవంతాన కటాంగా సైనికుల ఆధీన ప్రాంతానికి చెందిన మినియామా భాగాన దిగవలసింది. హెలికాప్టరులో వెళ్లుతున్న వారిని కటాంగా సైనికులుముందు అరెస్టుచేసి తర్వాత వారిని హెలికాప్టరులోనే సమితికి (బలంగాలకు) బ్వారీనం చేశారు.

షోంబేకు తెలిపిన తీవ్ర నిరసనలో ఇప్పుడు జరిగిన సంఘర్షణకు సంబంధించి మరిన్ని వివరాలు ఇకముందు యిలాంటివి జరగకుండా సమితి కాంగో అధికారవర్గాలు వహించబోవని హామీ ఇస్తున్నట్టు సమితి ప్రతినిధి యీ సందర్భంలో చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. హెలికాప్టరులో ప్రయాణం చేస్తున్న ఇండియన్ తెప్పిచెట్టు గాయాలవల్ల మృతిచెందాడని ఆయనపేరు పెట్టకే తెలుపుటకు అది యిక్కడ అందుబాటులోలేదని సమితి కార్యాలయం ఒక ప్రకటన చేసింది.

హెలికాప్టరు సంఘటన జరగటానికిముందు కటాంగా సైనికులు రాష్ట్రరాజధాని నగరంలోని ఎథోపియను సైనికస్థావరాలపై కొద్దిఆయుధాలతో కాల్పులు ప్రారంభించారని సమితి ప్రకటించింది. ఈ కాల్పులు కాపోటంగావున్నా అవి పెద్ద స్థాయిలో తేవని ఎథోపియను సైనిక దళాలు కటాంగాసైనికులపై తిరిగి కాల్పులు జరుపలేదని సమితి తన ప్రకటనలో పేర్కొన్నది. మూడుగంటలు గడచిన తర్వాత కూడా కాల్పులు అప్పుడప్పుడు వినపడుతూనే వున్నవి.

ముస్లిం గ్రామం అలీనగర్ గ్రామదానం

పంచగ్రామ్, డిసెం 25

పశ్చిమబెంగాల్‌లోని మూర్షిదాబాదు జిల్లాకుచెందిన అలీనగర్ గ్రామం ఆచార్య వినోబాభావేకు గ్రామదానముగా యివ్వబడింది. ఈ అలీనగరులో 60 ముస్లిం కుటుంబాలున్నాయి.

ఉత్సవం ప్రారంభమవుతుండి క్రమముగా కోలుకుంటున్న ఆచార్యవినోబాభావే ఇంద్రాడిమండి పాదయాత్రగా నిన్న పంతగ్రామం చేరారు.

నవాగ్రామ శిబిరంలో నేడు విశ్రాంతి తీసుకున్నారు. నెహ్రూ వెంట పశ్చిమ బెంగాల్ గవర్నరు పద్మజానాయుడు, ముఖ్యమంత్రి శ్రీ బి.సి. సేన్ కూడా ఉంటారు.

నవాగ్రామ శాంతి నికేతనానికు 8½ మైళ్ల దూరంలో ఉంది. ఈ ఉత్సవము శాంతినికేతన్ మండి ప్రత్యేక రైలులో శ్రీ నెహ్రూ నవాగ్రామకు బయలుదేరారు. శ్రీమతి ఇందిరాగాంధి కూడా వెంట ఉన్నారు. శ్రీ నెహ్రూ తిరిగి సాయంత్రానికే శాంతినికేతన చేరుతారు.

తూర్పుపాకిస్తాన్ పట్నాలకు హెలికాప్టర్ సర్వీసు

ఢాకా, డిసెంబరు 25

రాకపోకలసౌకర్యాలులేని తూర్పు పాకిస్తాన్‌లోని దాదాపు 8 ప్రధాన పట్టణాలకువర్షే అక్టోబర్ మండి హెలికాప్టర్ సర్వీసు ఏర్పాటు చేయబడగలదట.

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ యీ విషయాన్ని నిన్న విలేఖరుల గోష్ఠిలో ప్రకటించాడు. ఈ హెలికాప్టర్ సర్వీసును పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఏర్‌లైన్స్ నిర్వహిస్తుందట.

శుభకృత్ సం॥ మార్గశిర బ॥ అమావాస్య
తె 4-29 జ్యేష్ఠ ఉ 7-25
ప వ 3-33 మొ: 5-17 వరకు
తె వ 6 26 నుంచి
(శాలివాహన శకము: 5-10-1884)
26-12-1962 బుధవారము

"జనవర కృషిం బశు పాలనమున నేనియు బ్రదుకు ధర్మము గ నార్యులు శూద్రునకు విధింతురు జీవన వినాశమున వాన వృత్తి వినిహిత గామిన్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

26 డిశంబరు 1962

బుధవారము

భారత-పాకిస్తాన్ మంత్రుల చర్చలు

—(0)—

భారత ప్రధాన మంత్రి శ్రీజవహర్లాల్ నెహ్రూ, పాకిస్తాన్ అధ్యక్షుడు మిస్టర్ ఆయూబ్‌ఖాన్ గడచిన మాసములో వెలువరించిన సంయుక్త ప్రకటన ఫలితముగా రేపు పాకిస్తాన్ రాజధాని రావల్పిండిలో ఉభయ దేశాల మధ్య మంత్రుల స్థాయిలో సంప్రదింపులు ప్రారంభము కానున్నవి. ఈ సంప్రదింపులలో పాల్గొనుచున్న భారత ప్రతినిధి వర్గానికి రైల్వే శాఖ మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నాయకత్వము వహించుచున్నారు. క్లిష్టమైన కార్యాన్ని నిర్వహించవలసి యున్న మన ప్రతినిధి వర్గానికి సర్దార్ స్వర్ణ సింగ్‌ను నాయకునిగా నియమించుట వివేకవంతముగా నున్నది. శ్రీ స్వర్ణ సింగు యిదివరకు పాకిస్తాన్ ప్రభుత్వముతో విజయవంతముగ సంప్రదింపులు నడిపి అనుభవమును గడించినారు; సింధు నదీ జలాల వినియోగము మీద ఉభయదేశాల మధ్య కుదిరిన ఒడంబడికను శ్రీ స్వర్ణ సింగు కృషి ఫలితముగా జరిగినట్లు పేర్కొనవచ్చును. ప్రస్తుతము రావల్పిండిలో జరుగనున్న మంత్రుల స్థాయిచర్చలలో భారత-పాక్ దేశాల మధ్య యేర్పడియున్న సమస్యలన్నిటి మీదను చర్చలు జరుగగలవు; అయితే అన్నిటికంటెనుకాశ్మీర్ వివాదమే యెక్కువ ప్రాముఖ్యతను వహించగలదనుటలో యెంత మాత్రమును సందేహములేదు. మొత్తానికి మన ప్రతినిధివర్గము చాల సున్నితమైన యీ సమస్యల మీద, అత్యంత చాకచక్యముతో చర్చలను జరుపవలసి యుండగలదు.

రావల్పిండి చర్చలలో కాశ్మీర్ వివాదము విషయమున పాకిస్తాన్ ప్రతినిధివర్గము పాత పాటనే అనగా యింతకుముందు భద్రతా సమితిలో పాడిన పాటనే వినిపించినచో దానికి జవాబుగా భారత ప్రతినిధి వర్గముగూడ భద్రతాసమితిలో కృష్ణమీనన్ ప్రయోగించిన ఆయుధాలనే వినియోగింటవలసి యుండగలదు. అటువంటి పరిస్థితి యేర్పడకుండా పాకిస్తాన్ ప్రతినిధివర్గము కొంచెము వాస్తవిక దృక్పథముతో, సంప్రదింపులు సఫలము కావలెనను గట్టి ఉద్దేశ్యముతో వ్యవహరించినచో ఉభయదేశాలకు సమ్మతమైన పరిష్కార మార్గాలు దొరుకకపోవు. ఒక్క కాశ్మీర్ వివాదాన్నే పట్టుకొని ప్రాకులాడకుండా రెండు దేశాల మధ్య ఉన్న అన్ని సమస్యలకు తగిన ప్రాధాన్యతను యిచ్చినచో రేపు ప్రారంభము కానున్న చర్చలు కొంతవరకైనా ప్రయోజనకరము కాగలవు. అన్ని సమస్యలను ఒకే దృష్టితో పరిశీలించినప్పుడు యిచ్చిపుచ్చుకొనే పద్ధతిలో, కొన్ని మినహాయింపులతో ఒక రాజీమార్గము యేర్పడగల అవకాశమున్నది. పాకిస్తాన్‌తో మనకున్న వివాదాలన్నింటిని ఒకేసారి పరిష్కరించుకొనడము మనదేశానికి యెంతో అవసరము; పదే పదే పాకిస్తాన్‌తో కయ్యానికి భారత దేశము తయారుకాలేదు. అంత మాత్రమున మన జాతీయ ప్రయోజనాలకు, న్యాయానికి, ధర్మానికి భంగకరమైన పద్ధతిలో మనము పాకిస్తాన్‌తో రాజీని కుదుర్చుకొనలేము. కాశ్మీర్ విషయమున మన అభిప్రాయాలను యిదివరకే స్పష్టము చేసియున్నాము. కాశ్మీర్ భారత దేశములో విలీనమైనది; యిక యీ విలీనానికి తిరుగులేదు. మత ప్రాతిపదికపైన, మన లౌకిక వ్యవస్థకు విఘాతము కలిగించు రీతిగా కాశ్మీర్ వివాదము పరిష్కారము కాబోదు.

రావల్పిండిలో చర్చలు జరుగనున్న సమయమున అమెరికా, బ్రిటన్ మొదలైన దేశాలు మరొక ముఖ్యమైనవిషయాన్ని గ్రహించుట యెంతో ముఖ్యము; ఒక వైపున మనము కమ్యూనిస్టు చైనా ప్రమాదాన్ని యెదుర్కొనుచున్నాము గనుక యిదే సమయములో మరొక వైపునుండి పాకిస్తాన్ ఘర్షణాన్ని చూపెట్టి, ఒత్తిడితెచ్చివీలైనచో బెదరించి కాశ్మీర్ వివాదపరిష్కారాన్ని సాధించదలచుకొన్నచో అది యెంత మాత్రమును సాధ్యము కాబోదు. భారత దేశము భయానికి, బెదరింపులకు లొంగిపోదు; స్వాతంత్ర్యాన్ని వదులుకొనదు మనదేశ గౌరవ ప్రతిష్ఠలు అన్నిటికంటె ప్రధానమైనవి. అందువలన కమ్యూనిస్టు చైనా దురాక్రమణను అవకాశంగా తీసుకొని కాశ్మీర్ వివాదాన్ని పరిష్కరించుకోవాలనుకొనడము సమంజసము కాదు. పాకిస్తాన్‌తోసమరసంగా జీవించవలెనన్నదే భారతప్రజల అభిప్రాయము; అందుకు తగిన వాతావరణము యేర్పడుటకు పాకిస్తాన్ పత్రికలు, రేడియో తమ దురహంకార పూరిత దుష్ప్రచారాన్నివదలిపెట్టి నిగ్రహమును చూపవలసియుండును. రావల్ పిండి చర్చలు విజయవంతము కావడానికి పాకిస్తాన్‌తో దృఢగలదని ఆశించుచున్నాము.

ట్రేడ్ యూనియన్లకు కనీస సభ్యత్వం

హైద్రాబాదు, డిసెం 25

మద్రాసులో 1955లో జరిగినభారత కార్మికమహాసభలో నిర్ణయించినప్రకారం, 1962వ సంవత్సరంఇండియన్ ట్రేడ్‌యూనియన్ చట్టముక్రింద నమోదుకై దరఖాస్తుచేసే ట్రేడ్‌యూనియన్లు కార్మికులపేర్ల జాబితానిస్తూ, యూనియన్‌లోని కనీస సభ్యత్వాన్ని సంబంధించిన నమూనారాన్ని, ఆచట్టంలోని 6,9 నియమాలక్రింద అవసరమైన వివరాలతోసహా యూనియన్ యొక్క మొత్తం సభ్యత్వ సంఖ్యను పంపవలసిందిగా ట్రేడ్ యూనియన్‌లు కోరబడుతున్నాయి.

'ఇత్తిఫాక్-ఐతెమాద్-ఖుర్బానీ'

జనరల్ కె. యమ్. కరియప్ప

అకారణముగా చైనా సాగించిన దురాక్రమణవల్ల మన దేశభద్రతకు తీవ్రతరమయిన ప్రమాదము వాటిల్లిన యీ విషమ ఘడియల్లో దేశములోని ప్రతివ్యక్తి, యువకులు, వృద్ధులూ, స్త్రీలు, పురుషులూ ఈ ప్రమాదాన్ని తొలగించే కృషిలో ప్రభుత్వానికి సర్వశక్తులూ తోడ్పడే నిమిత్తం సమాయత్తం కావాలి. దేశములో స్థితిగతులు మళ్ళీ కుదుటపడినప్పుడు విద్యావంతులకు కొరత ఏర్పడకుండా జాతీయ కార్యకలాపాలకు, పరిపాలనకు అంతరాయము కలుగకుండా చేసే నిమిత్తం, విద్యార్థులయిన మీరు మీ అధ్యయన కార్యకలాపాలకు ముఖ్యముగా విజ్ఞానము, సాంకేతిక శాస్త్రాలు అభ్యసిస్తున్న వారు తమ చదువును కొనసాగించవలసియుంటుంది. కాని యీ అత్యవసర సమయములో దేశరక్షణ కార్యకలాపాలలో స్వయముగా పాల్గొనేనిమిత్తంమీలో కొందరు చదువు వంధ్యలను కొంతకాలంపాటు వాయిదా వేయవలసిన పరిస్థితికూడా రావచ్చును.

ప్రాంతీయ సైన్యం, హోంగార్డులు, పోలీసుదళాలు, పౌరస్వచ్ఛంద సైన్యముతో సహా వివిధ రక్షణ దళాలకు దృఢకాయులయిన యువకులు వేలాదిగా కావలసి వస్తారు. విద్యార్థులు కాని నిరుద్యోగులయిన యువకులంతా మన సైన్యాలలో వెంటనే చేరవలెనే.

కాయకష్టం చేయండి

ఈ విద్యార్థులయిన యువకుల కర్తవ్యం ఏమిటో వారికి సూచనలివి:

ప్రతి ఉదయం, సాయంత్రము మీరుమీ గ్రామాలలోనూ, పట్టణాలలోనూ, విద్యా సంస్థలలోనూ, కళాశాలలలోనూ ఖాళీగులయిన తర్వాత ఒకచోట సమావేశమవ్వండి. కట్టుదిట్టమయినవద్దతిలో గట్టిగాశరీర వ్యాయామం చేయడం, మైళ్ళకొద్దీ దూరము నడక సాగించడము, పరుగు పందాలు చేసుకోవడము మొదలయినవి చేసి అపారమస్తకం దెబుతో తడిసిపోయేదాకా గట్టిగా శ్రమపడండి. వీలయినచోట వీలయితే కొండలు, గుట్టలు ఎక్కడం, కీకారణ్యాలలో నడవడం, తుడుట, రాతనక, వగలనక నేర్చుకోండి. తవ్వడము, పరుగు, బరువులు మోయడం ఇవికూడా అలవర్చుకోవాలి. ఈ కార్యకలాపాలన్నీ శ్రమబద్ధమయిన పద్ధతిలో సాగేటట్లు చూడాలి.

ఈ విషయములో అవసరమయిన సౌకర్యాలను కల్పించడము పై అధికారుల విధి. వాన, వంగుడు, శీత, వాతాతపాలకు అంకి యీ వ్యాయామం మామూలుకండి. ఇటువంటివాటివల్ల యుద్ధాలు వచ్చినప్పుడు పోరాటము ఆగదు.

నిద్రాహారాలు లేకుండా, విశ్రాంతి లేకుండా కొంతకాలముపాటు శరీర సౌకర్యాలు వర్జించి పనిచెయ్యడానికి తర్ఫీదు పొందండి. ఎందుకంటేయుద్ధాలలో ఒక్కొక్కప్పుడు యివేవీ లేకుండా కాలముగడవవలసి రావచ్చును.

దేశమంతటా విద్యార్థి యూనియన్‌ల పదవీ నిర్వాహకులు తమతమ ప్రాంతాలలో త్వంలో సమావేశమై ఇందుకు సంబంధించిన ప్రణాళికను రూపొందించుకోవాలి. స్థానిక సైనిక, పోలీసు సిబ్బందిని యీ ప్రణాళికా రచనలో తోడ్పడ వలసిందిగా కోరవచ్చును.

ఇక, పాలికలున్నారంటే, వారు ఆఫీసులలోను, ఫ్యాక్టరీలలోను ఒకచోట కదలకుండా కూర్చుండి చేయటానికి అనుకూలయిన ఉద్యోగాలలో అవిశ్రాంతముగా గంటలతరబడి పని చేయడము నేర్చుకోవాలి. ఇప్పుడా పదవులలో పనిచేస్తున్న యువకులు రక్షణదళాలలో చేరి యుద్ధములో పాల్గొనడానికి తద్వారా అవకాశము కల్పించాలి. అత్యవసర సమయాలలో టెలిఫోను ఎక్స్ఛేంజి ఆపరేటర్లు, అంబులెన్సు కారు డ్రయివర్లు విరివిగా కావలసి వస్తారు. ఈ పనులు నిర్వహించడానికి అవసరమయిన తర్ఫీదు పొందండి. గాయపడిన, లేదా వ్యాధిగ్రస్తులయిన మన సైనికులకు చికిత్స చేయడానికి, ఉపచారాలు చేయటానికి, పాలికలు వైద్యులుగాను, నర్సులుగాను శిక్షణ పొందాలి. మీ తీరిక సమయాలలో స్థానిక మిలిటరీ అస్పత్రులకు వెళ్ళి ఏ హోదాలో నయినా మీరు పనిచేస్తూ వుండాలి. మీ ఇరుగు పొరుగున యుద్ధరంగములో పోరాడుతున్న సైనిక బృందాలకు ఏదయినా వుంటే వారిని సందర్శించి వారికి ఉత్తరాలు చదవడం, వ్రాసిపెట్టడము వంటి చేతనైనంత సహాయమంతా చేస్తూ వుండాలి. ఎప్పుడయినా ఓటమి కలిగితే విరిగిపడ కూడదు. కాలబాలిక లంతా వైద్యశుశ్రూష, అగ్నినిర్వాపక కార్యకలాపాలలో శిక్షణ పొందాలి. యుద్ధరంగములో ఎప్పుడయినా మనకు ఓటమి కలిగినప్పుడు రేడియో ద్వారా గానీ, పత్రికలలో గానీ వార్తలువస్తే మీరు బెంబేలు పడిపోకూడదు. ఇతరులకు కూడా భయపడవద్దని ధైర్యముచెప్పాలి.

యుద్ధాలలో అప్పుడప్పుడు ఎక్కడయినా ఓటములు కలగడము అసాధారణమేమీ కాదు. బలాలను తిరిగి కూర్చుకొని ఆయుధాలు సంతరించుకొని సమయము వచ్చినవెంటనే ఎదురుదెబ్బ తీయడానికి వీలుగా సైన్యాలు అప్పుడప్పుడు గాయపడిన సన్నివేశాలకు ఉపసంహరించు కోవడము ఉంటుంది. శత్రువు బలమెంతో, అతని పన్నాగ మేమిటో తెలుసుకునే అందుకు లేదా సరుకు రవాణా కేంద్రాలకు, శత్రు సైన్యాలకు మధ్య దూరము మరింత పెరిగేటట్టు చేసి శత్రువుకు మరింత క్లిష్టమయిన పరిస్థితులు కలిగించేందుకు వీలుగా సైన్యాలను ఉద్దేశ పూర్వకంగా ఉపసంహరించుకోవడం కూడా తప్పు.

యుద్ధకళ దృష్ట్యా ఇలా సైన్యాన్ని ఉపసంహరించి జాతిమనుగడ యీ యాన్ని సాధించిన దృష్టాంతాలు చరిత్రలో లోకోత్తరాలుగా వున్నాయి. రెండవ ప్రపంచ యుద్ధములో యూరపులోను, ఉత్తర ఆఫ్రికాలోను, బర్మాలోను మిత్రరాజ్య సైన్యాలు యీ విధముగా అనేక పర్యాయాలు ఉపసంహరించుకొన్నాయి. కాని, అంతిమముగా విజయం వారిదే అయింది.

గుండెధైర్యం చూపాలి

పాధాన్ ప్రజానీకంతో కలసి మెలసి తిరుగుతూ యీ జాతీయ విపత్సమావస్థలో వారు గుండెధైర్యంతో, దృఢసంకల్పముతో నిర్వాకత్తులా కృషి చెయ్యాలని ప్రోత్సహించాలి. శత్రువుకు ఎదురొడ్డి నిలవాలేగాని ఏ పరిస్థితిలోనూ వెన్నుచూపవాదని వారికి బోధించాలి. ఎవరైనా దొంగవ్యాపారము చేస్తున్నట్టు తెలిసినా, అన్యాయకులు, విద్యాగంధము లేనివారిలో భీకరాలు వ్యాపింపచేస్తున్నట్టు తెలిసినా, ఆ దుండగులను వెంటనే ప్రభుత్వాధికారులకు అప్పగించాలి.

చైనా దురాక్రమణను ఖండించడానికి సమావేశాలు జరిపి వివోతీర్మానాలంటూ చేసే వాటికంటె రక్తముతో వంతకాలు పెట్టి ఆ తీర్మానాలను మన ప్రధాన మంత్రికి కువ్వెత్తుగా పంపుతూ, మీఅమూల్యమైనకాలాన్ని వ్యర్థపుచ్చకండి. దేశభక్తిగల ప్రతి భారతీయుడూ యీ దురాక్రమణను గర్హిస్తాడని, గర్హించితీరాలని చేసిగా చెప్పనవసరం లేదు. భారతీయులమైనందుకు యిలా తీర్మానాలుచేసి మన నిరసనను ప్రత్యేకముగా తెలపవలసిన అవసరం లేదు చెప్పుతూ యిలా చేయ్యకుండా యుద్ధములో వారే ప్రతి పెత్తరు తొట్టుకుమూల్యమైనశక్తిని దేశీయులు మట్టిపాలు చేసినట్లే అవుతుంది. శత్రువుగాకుండా మన సైనికులకోసము దేశమంతటా రక్తపు బ్యాంకులకు జరూరుగా నెత్తురు కావలసివుంది. చైనా నాయకుల బుట్టలో మమ్మలు తయారుచేసి వాటిని తగులబెట్టడము మన జాతి గౌరవానికి తగినపని కాదు.

సైనిక పాటవానికి ఆర్థిక సౌష్ఠవం అవసరం

విళ్ళు, చాకొలెట్లు, సిగరెట్లు వర్జించి, వంటగలు, ఫ్రిజాములో, పెళ్ళిళ్ళలోను దుబారా ఖర్చు మానుకొని, పెద్ద పూతలు, సుగంధ ద్రవ్యాలు మొదలైన విలాసాలు మానుకొని వీలైన అన్ని విధాలుగా నూడబ్బు పొదుపుచెయ్యాలి. మీరు ఆదాచేసే పరాళంయిచ్చే ప్రతి నయాపైసా సముద్రంలో నీటిబొట్టువంటిదే అయినా, అనేక నీటిబొట్టు కలిస్తేనే సముద్రం అవుతుందనే విషయం మరువగూడదు.

యుద్ధ రంగంలో పోరాడుతున్న మన సైనికులకు మంచి ఆయుధాలు, వాహనాలు సామగ్రి, శ్రేష్ఠమైనసరుకు అందచేయవలసి వుంటుంది. ఇందుకు ప్రభుత్వానికి పెద్దమొత్తాలలోసొమ్ము కావాలి. మన మూడో ప్రణాళిక కొనసాగించుకోడానికి కూడా డబ్బు అరూపుగా అవసరం. మూడో ప్రణాళికను కేవలం ధనాభావం కారణంగా తగ్గించుకోవలసిన పరిస్థితి వీలైనంతవరకూ రాకుండా చూసుకోవాలి.

ప్రణాళికకు, దేశరక్షణకు రెంటికీ ఎంతో డబ్బు అవసరం కాని, దేశరక్షణకు ప్రస్తుతం ఇది మరింతగా అవశ్యకం. అన్ని తరగతుల ప్రజలను కలుపుకొని జాతియొక్క ఆర్థిక, పారిశ్రామిక పాటవాన్ని పెంచడానికై పంచవర్ష ప్రణాళికను అవ్యాహతంగా కొనసాగించడం ఎంత అవసరమో, యీ ఆర్థిక, పారిశ్రామిక పాటవం మన సైనికశక్తికి ఎంతప్రాణవాయువవడమో వారు అవగాహన చేసుకొనేటట్టుచెప్పి చెప్పాలి. నగదు రూపంలోనూ, వస్తు రూపంలోనూ జాతీయ రక్షణ నిధికి ప్రభుత్వ శాఖలకు కూడా ఉదారముగా సొమ్ము అమర్చేటట్టు చూడాలి; విజ్ఞప్తిచెయ్యాలి. ఇప్పటికంటె ఇంకా ముమ్మరముగా ఆహారధాన్యాలు పండించవలసినదని రైతాంగానికి ఉద్బోధించాలి. పరుకుబాటు నిల్వచేసి దాచకూడదని, రేటిలోవున్న పని త్వరితగతిగా సమర్థతతో ఎవరికి వారు పూర్తి చేయడంకోసం ఆఫీసులోనేమి, ఫ్యాక్టరీలోనేమి పనివాంతా ఉత్సుకతతో క్రమశిక్షణగా పనిచెయ్యాలని విజ్ఞప్తి చెయ్యాలి ఇదంతా స్వతంత్రజాతిగా మన మనుగడకోసం మనం చేయవలసిన విధ్యుక్త కర్తవ్యం.

ప్రియతమ్రుల మన యువకులారా! నాకు ఎప్పటివలనే ఇప్పుడూ అచంచలమైన విశ్వాసముంది. భారతదేశం మీ సొత్తు. భారతమాత స్వతంత్రంగా కలకాలం మనగలందులకై మీ శక్తి వంచన లేకుండా పాటుపడతారని నాకు తెలుసు. వెంటనే నడుము బిగించండి జయము దేరండి.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఒకప్పుడు మరచిపోలేని యీ మాటలనిగుర్తుంచుకోండి:- "ఇత్తిఫాక్ - ఎతేమాద్ - కుర్బానీ"; అదే "ఐక్యత-విశ్వాసం-త్యాగం.

క్రీస్తు, కృష్ణులు మనలోని దేవుళ్లు

మానవుడే దేవుడు కాగలడని క్రీస్తు జీవితం ఉద్బోధిస్తున్నదని రాష్ట్రపతి

అమ్మదాబాదు, డిసెం 25

"భౌతికమైనమృతిపట్ల ఆధ్యాత్మికమైనఅమరత్వం సాధించడమే జీసస్ క్రీస్తు జీవితసారం. ఈ క్రీస్తు సందేశం యీనాడు యావత్ప్రపంచంలోనూ సజీవముగానే ఉంది" అని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ నేడు అహ్మదాబాదు నుండి క్రిస్టమస్ సందేశం ఇస్తూ పేర్కొన్నారు.

చైనా ప్రభుత్వం మన దేశంమీద దండయాత్ర జరిపినదికాక, అంతమాత్రాన చైనావారి పట్ల మనం ద్వేషభావం వహించరాదని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ నేడిక్కడ అన్నారు.

ఇండియా-చైనా దేశాలు ఇరుగుపొరుగు దేశాలు అనిశతాబ్దాలనుండి అలాగే పొరుగు దేశాలుగా వస్తున్నాయి. ఇకముందు శతాబ్దాలతరబడి అలాగే తీరవలసి అని డా॥ రాధాకృష్ణ అన్నారు.

కస్తూర్బాగాంధి గ్రామ సేవిక విద్యాలయానికి వాస్టల్‌కు నేడు డా॥ రాధాకృష్ణ శంకుస్థాపన జరిపారు. అనంతరము జరిగిన సమావేశములో ప్రసంగిస్తూ ఒక శతాబ్దకాలం శత్రు రాజ్యాలుగా వున్న ఫ్రాన్స్, జర్మనీలు యిప్పుడు స్నేహపూర్వక రాజ్యాలుగా వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు.

సామాజ్యవాద దేశాలతో పన్నిహిత పరిచయానికి స్నేహసంబంధాలకూ పోవియట్ యూనియన్ కూడా కృషి చేస్తున్నదని రాష్ట్రపతి పేర్కొన్నారు.

కస్తూర్బా గాంధి గ్రామ సేవిక విద్యాలయాన్ని గుజరాత్ ప్రదేశ్ కస్తూర్బా గాంధి ట్రస్టువారు నిర్వహిస్తారు.

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ నేడు మధ్యాహ్నాము 2-30 లకు ప్రత్యేక విమానములో ఢిల్లీ వెళ్లిపోయారు. గత వారము దినాలుగా ఆయన లోంబాయి, మారత్, బరోడా, అహ్మదాబాద్‌లలో పర్యటించారు. అహ్మదాబాదు విమానాశ్రయములో గుజరాత్ గవర్నర్ మెహదీనవాజ్‌జంగ్, ముఖ్యమంత్రి డా॥ జీవరాజ్ మెహతా వీడ్కోలు చెప్పారు.

పేరికా విద్యాలయములో ప్రసంగిస్తూ రాష్ట్రపతి మన మహిళల్లో నిక్షిప్తమైఉన్న శక్తి వెలికితీయాలని ఉద్బోధించారు. మన ప్రాచీన సంస్కృతి ప్రతీకలు మనమహిళలుని పేర్కొంటూ డా॥ రాధాకృష్ణ మహత్తును పాధించిన గొప్ప కార్యాల్లో మన మహిళల జాగృతి ఒకటిఅన్నారు. మహిళల హృదయాలు జాలితో కూడినవి. వారు ద్వేషానికి హింసకూ దూరముగా ఉంటారు. అందుకని తన అహింసా సిద్ధాంతానికి మహిళలే అసలైనవారని మహాత్ముడు భావించాడని ఆయన అన్నారు. భయము నుండి స్వేచ్ఛ పొందండి, భగవంతుని పట్ల విశ్వాసం పెంచండి అని రాష్ట్రపతి మహిళలకు యిచ్చిన సందేశాలు విజ్ఞప్తి చేశారు. మహాత్ముడికం భగవద్విశ్వాసమే ఆయనను అనేక కష్టాల నుండి తరింపజేసిందన్నారు. విజ్ఞానం ప్రతి భౌతిక ప్రగతిని ఇతరదేశాలవలెనే ఇండియాకూడా ఆర్జిస్తున్న ఈ రోజుల్లో భగవద్విశ్వాసం కూడా ప్రజలవలెనే అవశ్యకత ఎంతైనా ఉందని డా॥ రాధాకృష్ణ పేర్కొన్నారు.

విద్యాలయం తరపున శ్రీమతి సరళాదేవి సాంఘాయి రాష్ట్రపతికి స్వాగతమిచ్చారు. ఈ విద్యాలయములో యింతవరకూ 641 మంది సంస్కారసేవికలు, 66 మంది ప్రసూతి సేవికలు 18 మంది ఉద్యోగ సేవికలు శిక్షణ పొందినట్లామె తెలిపారు. ఈ విద్యాలయంలో గుజరాత్ పంచాయతీల్లోని మహిళా సభ్యురాలు ప్రకరు పంచాయత్‌రాజ్ శిక్షణకూడా ఇవ్వబడుతుంది.

రాష్ట్రపతి క్రిస్మస్ సందేశం

భౌతికమైన మృతిపై ఆధ్యాత్మిక విజయమే జీసస్ జీవితసారాంశమనీ క్రీస్తు సందేశం యీనాటికీ ప్రపంచ మంతటా వర్తిస్తూనే ఉందనీ నేడు రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ పేర్కొన్నారు.

సంగ్మశివారెడ్డి శంకుస్థాపనకార్యక్రమాలలో నేడు క్రీస్తు జన్మదినం సందర్భించి ప్రస్తావించి డా॥ రాధాకృష్ణ క్రీస్తుజీవితము గల్గ మానవుని సంతానమే అయినా భగవంతుని సంతానమాగలదని ప్రబోధము తెలియచేస్తుందన్నారు మనలో ప్రతివారూ క్రీస్తువంటి వారేనన్నారు. భగవద్గీతలో కృష్ణపరమాత్మ తెలిపినట్లు సర్వజీవులలోనూ భగవానుడు ఉంటాడు. ప్రతివారిలోనూ ఉన్న భగవత్స్వరూపప్రభుత్వాన్ని క్రీస్తు, కృష్ణుని డా॥ రాధాకృష్ణ వివరించారు.

క్రీస్తు జీవితమువలెనే గాంధీజీ జీవితముకూడా ఒక తపస్సుగా, ఒక పవిత్ర త్యాగమయమైన ప్రేమ స్థానముగా వెళ్ళిపోయిందని రాష్ట్రపతి తెలిపారు.

మన్యలో వర్షవిపాత ఘట్టాలకు తెరలేవడగారు. మానవజీవిత విజయమే మన భారతజాతి చరిత్ర బోధించే సత్యము అని రాష్ట్రపతి అన్నారు.

కోయంబత్తూరు చెరకు పరిశోధనానంతర స్వర్ణోత్సవాలు

కేంద్ర వ్యవసాయశాఖ సహాయ మంత్రిచే ప్రారంభం

కోయంబత్తూరు, డిసెం 25

కోయంబత్తూరు చెరకు పరిశోధనా సంస్థ స్వర్ణోత్సవాలను నేడు కేంద్ర వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి డాక్టరు రామనాథ్‌సింగ్ ప్రారంభించారు.

ముప్పది సంవత్సరాల స్వల్ప వ్యవధిలో మన దేశములో చెరకు పంట అధికోత్పత్తి సాధించవలసి మిల్లుల ద్వారా చక్కెర ఉత్పత్తి కూడా అధికమై స్వయం సమృద్ధస్థితియేగాక ఎగుమతులకు కూడా సరిపడే చక్కెర దేశములో ఉన్నదని డా॥ రామనాథ్‌సింగ్ తన ప్రసంగంలో నేర్పన్నారు.

కోయంబత్తూరు చెరకు పరిశోధనా సంస్థ ప్రపంచ ఖ్యాతినందింది. విదేశీ శాస్త్రజ్ఞులు మన్నలుకూడా పొందుతున్నది ఇక్కడ మేలుజాతి చెరకు పంటకు సంబంధించిన అన్నివిధాల పరిశోధనలూ సాగుతున్నాయి.

రెండో పంచవర్ష ప్రణాళికలోనే పంచదార ఫ్యాక్టరీ ఉత్పత్తిని అధిగమించినట్లు మంత్రి తెలిపారు.

కోయంబత్తూరు సంస్థలో పరిశోధనల ద్వారా తయారైన మేలుజాతి చెరకు ఇప్పుడు దేశములో 90 శాతం చెరకు పొలాలలో పండించబడుతున్నదట.

బహుమతుల ప్రదానం

1961-62 అఖిలభారత చెరకు ఉత్పత్తి, పోటీ విశేషకులు యీ సంవత్సరము గా మద్రాసు వ్యవసాయమంత్రి శ్రీ ఎ. కక్కన్ బహుమతులు అందజేశారు. ఉత్తర ప్రాంతములో పశ్చిమబెంగాల్‌లో ఎకరాకు 81.90టన్నుల చెరకు పండించి ప్రథమ బహుమతి రు. 2500, సర్వత్రకమూ మధ్యప్రదేశులోని జబోనియా గ్రామస్థుడు శ్రీ దర్యావ్‌సింగ్ పొందాడు. దక్షిణ ప్ర

పురావస్తుశాఖకృషి క్రమాభివృద్ధి

సలహా సంఘ సమావేశంలో ప్రొఫెసర్ కబీరు ప్రారంభోపన్యాసం

బొంబాయి, డిసెం 25

పురావస్తుశాఖ కేంద్ర సలహా సంఘం 18వ సమావేశాన్ని ఉదయం మొన్న ప్రారంభిస్తూ కేంద్రప్రభుత్వం లో వైజ్ఞానిక పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాలశాఖ మంత్రి ప్రొఫెసర్ హుమయూన్ కబీర్, ఈ జాతీయ అత్యవసర పరిస్థితి మూలకంగా మన సాధారణ కార్యకలాపాలు కుంటుపడ వవసరం లేదని, అలా వాటికి అంతరాయం కలగాలనే వైనా వారు కోరుతుంటారని చెప్పారు. ఈ అత్యవసర పరిస్థితి ఫలితంగా వినియోగంలోకి తీసుకురాబడని వనరులను యిప్పుడు విస్తృతంగా వినియోగించుకోటం జరగగలదని ఆశిస్తున్నానని గూడా ఆయన చెప్పారు. దేశంలో పురావస్తుశాఖ కృషి క్రమాభివృద్ధిని గురించి ముచ్చటిస్తూ, రాష్ట్ర ప్రభుత్వాలు పురావస్తు విభాగాలను యేర్పాటు చేసినందుకు సంతోషాన్ని వెలిబుచ్చారు.

శాస్త్ర పారిశ్రమిక పరిశోధనా సంస్థ, దేశంలో పురావస్తు సమూనాల శాల నిర్ణయాలకుగాను, కార్బన్—14 పరిశోధనాలయాన్ని యేర్పాటు చేసినందుకు ఆ సంస్థను మంత్రి వర్ణించారు ఈ సంవత్సరం భారత దేశపు పురావస్తుశాఖ సర్వే వారు ఈ శిష్టు, నేపాల్ దేశాలకు యాత్రాబృందాలను పంపినందుకు మంత్రి సంతృప్తిని వెలిబుచ్చారు.

దేశంలో ప్రస్తుత అత్యవసర పరిస్థితి మూలాన పురావస్తుశాఖ కృషికి ఎక్కువగా అంతరాయకలగదని, భవిష్యత్తులో గూడా అట్టి యాత్రలు యేర్పాటు చేయబడగలవని ఆశిస్తూ ఈ సలహా సంఘం తీర్మానించింది.

ఈ అత్యవసర పరిస్థితిలో గూడా పురావస్తుశాఖ ప్రచురణలను కొనసాగించవలసిన అవసరాన్ని గురించి చాలా మంది సభ్యులు మాట్లాడారు. పురావస్తుశాఖ తవ్వకాలు మొదలైన వాటికి పంచవర్ష కార్యక్రమాన్నొకదానిని తయారు చేయటానికి ఈ సంఘం ఒక స్థాయీ సంఘాన్ని యేర్పాటు చేసింది. ఇండియన్ ట్రెజర్ ట్రోవ్ చట్టం ఎలా అమలు జరుగుతున్నదీ పరిశీలించటానికి ఒక ఉపసంఘాన్ని యేర్పాటు చేయడానికి ఈ సంఘానికి అధికారం యిస్తూ మరొక తీర్మానం చేశారు. పురావస్తు సాక్ష్యాధారాలు లభ్యపడకుండా నిధి నిక్షేపాల కొరకు త్రవ్వకాలు జరగకుండా చర్యలు తీసుకోవలసిందని ప్రభుత్వాన్ని ఈ సంఘం అభ్యర్థించింది. ఈ సమావేశానికి హాజరైన బ్యాబ్రబ్ రిపబ్లిక్ ప్రతినిధి డా. రెయిడ్ ఎల్ ఎట్రి, నూబియాలో పూర్వపు కట్టడాలు భూమిమీద త్రవ్వటంలో భారత ప్రభుత్వం సహాయపడినందుకు కృతజ్ఞత తెలిపారు.

పాదరక్షలు తయారీకి కొత్తరకం తోలు

లండన్, డిసెం 25

తోలుకు ఉండేసౌకర్యాలతో పాటు అదనముగా కొత్త సౌకర్యాలుండే మిశ్రమాన్ని లండన్‌లో ఒక సంస్థ విక్రయిస్తున్నది- చెప్పులూ, బూట్లూ తయారు చేయడానికి ఉపయోగపడుతుంది, వైలాన్ పోగులను రెసిన్లతో కలిసి తయారు చేశారు. దీనిని దీనితో యంత్రం సహాయంతో పాదరక్షలు తయారు చేయవచ్చు. తోలుతో తయారయ్యే పాదరక్షలకంటే సాగుగా ఉంటవి. చాలా సులభమనుతవి యంత్రాల మీద తయారు చేయవచ్చు కనుక ఉత్పత్తి ఖర్చు తగ్గుతుంది.

ప్రపంచ న్యాయ స్థానంచే సరిహద్దు వివాదం పై తీర్పు

ఇండియా సవాలును చైనా అంగీకరిస్తుందా?

న్యూఢిల్లీ, డిసెం 25

రెండు దేశాల మధ్య ఏదైనా ఒక వివాదాన్ని పరిష్కరించుకోవాలంటే, యుద్ధం కాక యీ అయిదు సిద్ధాంతులనూ అనుసరించవచ్చును: సంప్రదింపులు, మధ్యవర్తిత్వం, రాజీ, తీర్పు సంఘం నిర్ణయం, న్యాయస్థానాల పరిష్కారం

భారత-చైనాల మధ్య సరిహద్దు వివాదం విషయంలో, చైనా యీ పై సౌహార్ద పరిష్కార మార్గాలను అనుసరించకుండా, దురాక్రమణకు పూనుకుంది. దురాక్రమణకు గురి అయిన భారత దేశం, అంతర్జాతీయ న్యాయశాస్త్రం ఆధారంగా, యీ వివాద పరిష్కారానికి మరోపారి నిర్దిష్టమైన సూచన చేసింది.

సరిహద్దులలో భారత, చైనాల క్లెయిములను గురించిన ప్రాతిపదిక వివాదాన్ని హేగ్‌లోని అంతర్జాతీయ మండలి తీర్పుకు వప్పేందుకు సమయం వచ్చినప్పుడుతామ సిద్ధంగా వున్నామనీ, అయితే ప్రస్తుత దురాక్రమణ పూర్తిగా ఖాళీ చేయబడాలనీ ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ డిసెంబరు 10వ తేదీన లోక్ సభలో ప్రసంగిస్తూ అన్నారు. ఈసమస్యా పరిష్కారానికి ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ సూచించిన దానికంటె న్యాయమైన మార్గం మరొకటి ఉండబోదు.

అంతర్జాతీయ న్యాయస్థానం విధులను గురించిన చట్టంకింద ఈ న్యాయస్థానంలో ఉన్నత నైతిక ప్రవర్తన గలిగి తమతమ దేశాలలో ఉన్నత న్యాయాధీశ పదవులు అలంకరించడానికి అవసరమైన అన్ని యోగ్యతలూగల న్యాయశాస్త్ర కోవిదులలో నుంచి జాతీయతతో ప్రమేయం లేకుండా ఎన్నుకోబడిన స్వతంత్ర న్యాయమూర్తులు ఉంటారు. ఈ న్యాయస్థానంలో పనిచేసే న్యాయమూర్తులకు అంతర్జాతీయ రాజకీయ, పాలకరంగాలలో వ్యాపకాలు ఉండరాదు. అందువల్ల అంతర్జాతీయన్యాయస్థానంలో పనిచేసే న్యాయమూర్తులు పూర్తి నిష్పక్షపాత బుద్ధితో తమ విధులను నిర్వహించవలిసుంటుంది.

ఐక్యరాజ్య సమితిలో సభ్యత్వంగల దేశాలన్నీ అంతర్జాతీయ న్యాయస్థాన చట్టానికి బద్ధంగా వుంటాయి. ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వం లేని దేశాలు కూడా ప్రధాన సమితి సిఫార్సులపై సమితి సర్వసభ్య సమావేశం నిర్ణయించే షరతులపై యీ చట్టానికి బద్ధంగా వుండవచ్చును.

భారత దేశపు సవాలు

భారత, చైనా దేశాల సరిహద్దు సంఘర్షణకు భారత దేశం శాంతియుతమైన మార్గాన్ని సూచించింది. ఈ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకునే దుకు తాను సర్వదా సంసిద్ధంగా వున్నమాట నిర్వివాదంగా శుద్ధిగా చైనా అనివుంటే చైనాయీ సూచనను అంగీకరించాలి.

నిష్పాక్షికంగా వ్యవహరించే ఏ మండలి అయినా యీ సరిహద్దు వివాదంలో భారత దేశపు వాదం న్యాయబద్ధమైనదని చెబుతుందనే దృఢ విశ్వాసంతోనే భారత దేశం యీ సరళమైన, హేతుబద్ధమైన ప్రతిపాదనను తనంతతానుగా చేసింది.

ఈ సూచనను అంగీకరించే ధైర్యం చైనాకు వుందా? 1962 డిసెంబరు 10వ తేదీనే యీ సూచన చేయబడినా చైనా యీ తరకూ ఆ విషయమై కిమ్మనుండా మౌనం వహించింది.

ఇది చైనాకు భారత దేశపు సవాలు. చైనా దీనిని ఆమోదిస్తుందా? లేదా ఏదో మిషమీద నిరాకరించ ప్రయత్నిస్తుందా? ప్రపంచ దేశాలకు సమాధానం చెప్పుకోవలసిన బాధ్యత చైనాదే.

ప్రపంచశాంతి ప్రాతిపదికకే భంగం కలిగిస్తున్న చైనా

భారత దేశానికి విదేశీ ప్రముఖుల మద్దతు

న్యూఢిల్లీ, డిసెం 25

ఇరాక్, ఫ్రాన్స్, బ్రిటన్ దేశాలలోని ప్రముఖులు కొందరు చైనా దురాక్రమణను బహిరంగంగా ఖండించి భారత దేశపు విధానాన్ని బలపరచారు.

వేర్వేరు రాజకీయ, మేధావి వర్గాలకు చెందిన 50 మంది ఇరాకీ నాయకులు, శాంతియుత పరిష్కారానికై సంప్రదింపులు కొనసాగించటానికి ముందుచైనా అధికారులుతమ సైన్యాలను భారత ప్రాంతాలనుండి ఉపసంహరించాలని సూచించారు. ప్రధాన మంత్రి నెహ్రూకు పంపిన లేఖలో ఇరాకీ నాయకులు "చైనా తనవని చెపుతున్న భూభాగాలను సైనిక అధికారాలలో వుంచుకోడం అంతర్జాతీయ న్యాయశాస్త్ర నిబంధనలకువ్యతిరేకమని చెప్పారు. తన "సాయుధ దండయాత్ర వలన" "విపత్కర పరిస్థితి" ఏర్పడిందని చెబుతూ గ్రహించవలసి వున్నది అని కూడా వారు అన్నారు.

బల ప్రయోగంతో ఏలుబడి

ప్రపంచ మేధావులలో మంచిభ్యాతిలోవున్న శ్రీ అబ్దుల్ రజాక్ జబారీ పేరు ఇరాక్‌లో "ఆర్—ఆమాహ్రియా" పత్రిక సంపాదకులు-చైనాను ఆదేశం శ్రీ నెహ్రూను బలహీనపరచి, ప్రపంచంలో భారత దేశపు ఖ్యాతిని కించపరచి ఆసియాపై అధికారం చలాయించా"లని కోరుతున్నదని ఆదేశాన్ని నిందించారు.

"భారత దేశంపై పెద్ద పెట్టున దాడిని జరపటాన్ని" విమర్శిస్తూ ఆయన యిలా చెప్పారు." ఐక్యరాజ్య సమితిలో చైనాకుస్థానాన్ని సంపాదించటానికి, ప్రపంచంలో భారత దేశపు పేరు ప్రతిష్టలను కించపరచటానికి, ఆ విధంగా చైనా ఖ్యాతిని పెంపొందించుకోటానికి నూనో అనుసరిస్తున్న విధానం ఉద్దేశింపబడింది. బలప్రయోగంలో చైనాకు విశ్వాసముంది. ఆ బలప్రయోగం ద్వారా ఆసియాపై అధికారం చెలాయించవచ్చని ఆయన నమ్ముతున్నాడు. ఇది మామూలు దండయాత్ర మటుకు కాదు. అంతకు మించింది. చైనా రాక్షస ప్రపంచ శాంతి ప్రాతిపదికకే భంగం కలిగించాలని కోరుతున్నది,

చైనా "సామ్రాజ్య కాంక్ష"

ఫ్రాన్స్‌లోని ప్రముఖ రచయితలు విద్యావేత్తలు కొందరు "భారతదేశంపై చైనా దురాక్రమణలో నిండి కృతమైవున్న సామ్రాజ్య కాంక్ష లక్షణాన్ని "ఒక ప్రకటనలో విమర్శించారు," పాశ్చాత్య దేశాలలోనిమేధావులు శాంతి యుత. ప్రజాస్వామ్య భారత దేశం యెడల గౌరవ భావం కలది వుండటంలో వారిని ఈ దండయాత్ర గొప్పగా కలవరపరచింది" అని గూడా ఆ రచయితలు చెప్పారు.

"ఈ అధర్మదండయాత్ర వెనకవున్న సామ్రాజ్య కాంక్ష విఫలం కావాలని, భారత దేశం తన శాంతియుత పునర్నిర్మాణాన్ని కొనసాగించాలని ఈ ప్రకటన ఆశిస్తున్నది".

భారత దేశంలో సన్నిహిత సంబంధాలున్న నలుగురు ప్రముఖ బ్రిటిష్ వారు. భారత దేశ సహాయానికి విరాళాలిమ్మని విజ్ఞప్తి చేశారు. ఐక్యభారతావని రక్షణనిధి విరాళాలిమ్మని కోరుతువారు, శాంతియుత ప్రజాస్వామ్యదేశం, కామన్వెల్తు సభ్యురాలు అయిన భారత దేశంపై చైనా జరిపిన దండయాత్ర "మనందరికి సవాలు" అని వారు చెప్పారు.

రష్యాలో భారతీయ వృక్షశాస్త్రజ్ఞుల పర్యటన

న్యూఢిల్లీ, డిసెం 25

భారతదేశ వృక్షశాస్త్ర పరిశోధనాశాఖ ప్రధానవృక్ష శాస్త్రజ్ఞుడు డాక్టర్ ఎస్. రావు నాయకత్వంలో భారతీయ వృక్ష శాస్త్రజ్ఞుల ప్రతినిధి వర్గం ఒకటి మూడు మాసాలుగా సోవియట్ దేశంలో పర్యటిస్తున్నది. సోవియట్-భారత సాంస్కృతిక అదాన ప్రదానాల కార్యక్రమాన్నను సరించి యీ ప్రతినిధివర్గం సోవియట్ దేశానికి ఆహ్వానింపబడింది. భారతీయ ప్రతినిధివర్గం సోవియట్ దేశంలోని వృక్షాలను గురించి తెలుసుకొని అక్కడి కొన్ని మొక్కలనూ, గింజలనూ సేకరిస్తుంది ఉష్ణ కటిబంధ స్తాన్, జార్జియా, నల్లసముద్రతీర నగరాలు, బాకుమి, సుఖుమి, సోచీలను, కీవ్, మిన్స్క్, లెనిన్‌గ్రాడ్లనూ భారతీయ ప్రతినిధివర్గం సందర్శించింది. ప్రతినిధి వర్గ సభ్యులు సోవియట్ దేశంలోని అనేక వృక్షవిజ్ఞానవనాలను చూశారు. అనేక వృక్షశాస్త్ర పరిశోధనా సంస్థలను సందర్శించి వాటిలో పని ఎలా జరుగుతుందో తెలుసుకొన్నారు

కొద్దిరోజులక్రితం భారతీయ శాస్త్రజ్ఞులు మాస్కోలోని సోవియట్ విజ్ఞానశాస్త్ర పరిషత్తు కేంద్ర వృక్ష విజ్ఞానవనాన్ని సందర్శించారు. ఈ వనం డైరెక్టరూ, సోవియట్-భారత సాంస్కృతిక సంఘం అధ్యక్షుడు అయిన ఎకడమీషియన్ ఎస్. వి. సిస్సిన్ భారతీయ అతిథులకు సోవియట్ వృక్ష శాస్త్రజ్ఞులు జరుపుతున్న పరిశోధనలను గురించి తెలియజేశారు. వృక్ష విజ్ఞానవనం పరిశోధనాలయాలను చూపించారు. భారతీయ శాస్త్రజ్ఞులు తమ సోవియట్ మిత్రులకు తాము జరుపుతున్న పరిశోధనలగురించి ముఖ్యంగా 'వ్యాసింత్' పుష్పాన్ని మొక్కల పెరుగుదలకు ప్రేరేపకంగా ఉపయోగించుకునేందుకు జరుపుతున్న పరిశోధనలను గురించి తెలియజేశారు కలకత్తాకు చెందిన ప్రొఫెసర్ సర్కార్ తాను చేసిన విషయంలో జరుపుతున్న పరిశోధనల గురించి చెప్పారు. భారత దేశంలో వర్షాకాలంలోని మొక్కలను గురించీ, పశ్చిమ హిమాలయాల్లో జరుపబడుతున్న వృక్షశాస్త్ర పరిశోధనల గురించి డాక్టర్ ఎస్. రావు తెలియచేశారు

భారతీయ వృక్ష శాస్త్రజ్ఞులు మరి భారత-సోవియట్ సాంస్కృతిక సంఘం సన్మానించింది. ప్రఖ్యాత భారత విద్యాధ్యయనవేత్త, సోవియట్-భారత సాంస్కృతిక సంఘం ఉపాధ్యక్షుడు అయిన వ్లాడిమీర్ బలబుషేవిచ్ భారత-సోవియట్ దేశాలమధ్య వైజ్ఞానిక సంబంధాలు చాలాకాలముగా సంప్రదాయకంగా వస్తున్నాయని యీ సందర్భంలో మాట్లాడుతూ అన్నారు. పందొమ్మిదవ శతాబ్దం ద్వితీయార్థ భాగంలో ప్రొఫెసర్ దేవ్, ప్రొఫెసర్ భండార్కర్లు రష్యన్ విజ్ఞాన పరిషత్తుకు గౌరవసభ్యులుగా ఎన్నుకొనబడ్డారు.

ప్రతినిధివర్గం తరపున డాక్టర్ రావ్ మాట్లాడారు.

భాక్రా విద్యుత్ కేంద్రానికి సోవియట్ టర్బయిన్

లెనిన్‌గ్రాడ్, డిసెం 25

భాక్రా నంగల్ వద్ద జల విద్యుత్ కేంద్రానికై రూ 127,000 కిలోవాట్ల రేడియల్ ఏక్సియల్ టర్బయిన్‌కు సాంకేతిక పథకాన్ని సోవియట్ నిపుణులు పూర్తి చేశారు. ఈ విద్యుత్ కేంద్రానికై టర్బయిన్ల నిర్మాణం త్వరలో లెనిన్‌గ్రాడ్‌లో ప్రారంభమవుతుంది.

ఇతర గ్రహాల్లో ప్రాణికోటి

మాస్కో, డిసెం 25

సోవియట్ దేశ విజ్ఞానశాస్త్ర పరిషత్తు ప్రచురణాలయం పత్రికలలో ప్రఖ్యాత సోవియట్ విజ్ఞానశాస్త్రవేత్త ఇసాక్ స్కాలోవిస్కీ "విశ్వం-ప్రాణికోటి" అన్న శీర్షికతో ప్రాచీన ఒక గ్రంథాన్ని ప్రచురిస్తున్నది. కొంతకాలంక్రితం స్కాలోవిస్కీ అంగారక గ్రహం ఉపగ్రహాలు ఫోబోస్, డైమోస్‌లు కృత్రిమ ఉపగ్రహాలనీ ఆ ఉపగ్రహంలో నివసిస్తున్న వారు వాటిని రోదసిలోకి పంపించారనీ, అంగారక గ్రహంలో ఉన్నతస్థాయికి చెందిన నాగరికత ఉండవచ్చునని ఒక సిద్ధాంతాన్ని చేశారు.

అటువంటి నాగరికతకు మన నక్షత్ర కూటమిలో చాలాచోట్ల వుండవచ్చు ననికూడా ఆయన అంటున్నారు. అటువంటి నాగరికతకు చెందిన ప్రజలతో రేడియోసంబంధాలను స్థాపించుకోటానికి కృషి జరుగుతునేవుండాలని ఆయన అంటున్నారు.

ఇతర గ్రహాలకుచెందిన రోదసీయాత్రికులు గతంలో మన భూమండలానికి వచ్చి వుండవచ్చుననికూడా సోల్కోవిస్కీ అభిప్రాయపడుతున్నారు.

ఉపయోగించుకునేందుకు జరుపుతున్న పరిశోధనలను గురించి తెలియజేశారు

శ్రీ కాసు వెంగళరెడ్డి సన్మాన సభ

(స్వ. వి.)

గుంటూరు, డిసెం 25

గుంటూరుజిల్లా పరిషదధ్యక్షులుగా ఎన్నికయిన శ్రీ కాసు వెంగళరెడ్డి గౌరవార్థం, ఏకాదండయ్య హాలులో అభినందన సంఘం వారు మహాసభను ఏర్పాటుచేశారు. నగరంలోని పలువురు ప్రముఖులు సభనలంకరించారు.

శ్రీ జి.వి. పున్నయ్యశాస్త్రి స్వాగతోపన్యాసం పలికారు.

శ్రీ అడివి హనుమంతరావు స్వాగతపత్రాన్ని చదివారు.

శ్రీ ఎస్. వి. యల్. నరసింహారావుగారు మాట్లాడుతూ, గుంటూరులో విశ్వవిద్యాలయం నెలకొల్పటానికి, హైకోర్టు బెంచిని స్థాపించడానికి శ్రీ కాసు వెంకటరెడ్డిగారు కృషి చేయాలన్నారు. శ్రీయుతులు తెల్లాప్రగడ జాలయ్య, కె. వి. సత్యనారాయణ, షేక్ మొహుద్దీన్, శిరుపతయ్య ప్రభృతులు ప్రసంగిస్తూ, గుంటూరు జిల్లాలో శ్రీ కాసువారి కుటుంబం కాంగ్రెసునంస్థ పటిష్టతకు కృషి చేసినదనీ, శ్రీ వెంగళరెడ్డి నంపాదావు పేట కాలూకాలో చేసినసేవ చాలా ఉన్నదనీ, వారి కార్యదీక్ష పరిపాలనాధ్యక్షత మెట్టకాలుకాల అభ్యున్నతిని సాధించగలవనీ అన్నారు.

శ్రీ కాసు వెంగళరెడ్డి తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెలియజేసి జాతీయరక్షణనిధికి విరాళాలు విరివిగా వసూలుకావటంలేదనీ, చాలామంది కొడిగా వ్యవహారం సాగుతున్నదనీ ధనాధ్యులైనవారింకా ముందుకు వచ్చి, తమ కర్తవ్యాన్ని నిర్వహించాలనీ అన్నారు.

శ్రీ జి. గంగాధరరెడ్డిగారి వందన సమర్పణతో సభ సమాప్తమయింది.

కుసుమకుమారిదేవి 98వ జన్మదినం

మాతృ శ్రీ కుసుమకుమారిదేవి 98వ జన్మదినోత్సవ సందర్భంలో శ్రీ కుసుమ హనాథ మందిరం వద్ద 3 రోజులు మహాసభలు జరిగినవి. వివిధ గ్రామాలనుండి గూడా వేలాది భక్తులు విచ్చేశారు. శ్రీయుతులు తుమ్మపూడి శ్రీ రాములు, తూనుగుంట వెంకట్రావు నిర్వహించారు.

మొదటి రోజున శ్రీ వి. ఎల్. నరసింహాచార్యులు రెండవ రోజు శ్రీ ఎక్కిరాల కృష్ణమాచార్యులు, మూడవరోజు శ్రీ కుందుర్తి వెంకట నరసయ్య ఆయా విషయాలపై ఉపన్యసించారు.

చివరి రోజున శ్రీ తూనుగుంట వెంకట్రావుగారి ఆవరణలో వందలాది విరాళాలకు అన్నదానం జరిగింది.

అప్పాజిపేటలో కూలీల వితరణ

అప్పాజిపేట, డిసెం 25

"అప్పాజిపేట గ్రామము (జిల్లా నల్లగొండ)లోని కూలి ప్రజలు 40 మంది, తమ ఒక రోజుకూలి రు. 44-75 పైసలు జాతీయ రక్షణనిధికి పంపించుటకుగాను. గ్రామ పంచాయతి అధ్యక్షులకు సమర్పించగా ఆయన ఆ మొత్తమును జిల్లా కలెక్టరుకు 18వ తేదీన అందజేసినారు.

చిత్రసీమ

అంతర్జాతీయ ఫిల్ము ఉత్సవం

నేటి యుగ పురుషుడు అన్నది ఈ ఏడాది మాస్ పాయింట్‌లో జరిగిన అంతర్జాతీయ ఫిల్ము ఉత్సవం వారు ముఖ్య పదంగా స్వీకరించారు. ఈ ఉత్సవంలో పాల్గొనడానికి ముప్పై ఒకటి దేశాల నుండి మూడువందల పంత్రెండు ఫిల్ములు పంపగా అందులో అరవై ఎనిమిది ఫిల్ములను మాత్రమే పాల్గొనటానికి యోగ్యతను సంపాదించాయి. అందులో పోలండ్, జపాన్ ఆర్జెంటినా దేశాలు కూడ ఉన్నాయి. ఇదివరకు డాక్యుమెంటరీ మాత్రం తీసిన వాల్టర్ టాల్మన్ గ్రాన్ ఏడాది ఫీచర్ ఫిల్ముని తీసేరు. ఫిల్ము యువకులు అన్న విషయం పై ఆర్జంటైనా డైరక్టరు లిమోపాల్డో టోరై సిల్సన్ తీసేరు.

జన్వార్ చిత్రంషూటింగ్

శ్రీ భప్పిసోనీ దర్శకత్వాన యీస్టుమన్ కలర్‌గా చిత్రంగా నిర్మించబడుతున్న మహిపిలిను వారి "జన్వార్" చిత్రమునకు సంబంధించిన 6 రోజుల షూటింగ్ కార్యక్రమం రెండు వేర్వేరు సెట్లపై పూర్తి చేయబడినది ఈ చిత్ర నిర్మాత శ్రీ హర్దీప్, ప్రముఖ అర్టు డైరెక్టర్ శ్రీ శాంతి దాస్ దాని మొదటి సెట్టును మోడర్న్ స్టూడియోస్ లోనిర్మించారు రెండవ సెట్టుదాదర్ లోనిరూప్ తారా స్టూడియోస్‌లో నిర్మించబడినది. ఈ రెండు సెట్లమీద వరి మూడేనిరోజులు షూటింగ్ జరిగింది. జన్వార్ పాత్రను మమ్మీకపూర్ నిర్వహిస్తున్నాడు, రాజశ్రీ దీనిలో వాయగా నటిస్తున్నది. రాజేంద్రనాథ్, శివరాజ్, మహారమ మొదలైన వారు యీ షూటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ చిత్రానికి శ్రీ శైలేంద్ర శ్రీహ్ వ్రాసిపూరి పాటలు వ్రాశారు. శంకర్ జైకిషన్ వీటికి సంగీతంబాణీలు సమకూరుస్తారు, చిత్ర దర్శకులు శ్రీ భప్పీసోనీ కథవ్రాశారు.

చాంద్ ఔర సూరజ్

గంగా చిత్రావారి "చాంద్ ఔర్ సూరజ్" చిత్రం శ్రీ సౌండ్ స్టూడియోస్‌లో ప్రారంభమైనది. ఈ చిత్రంలో ధర్మేంద్ర తమూ ప్రధాన భూమికలు నిర్వహిస్తున్నారు. వీరు భయులు హాస్య నటులు అసిట్ సేన్ ధుమల్ లతో కలసి మొదటిసెట్ పై నటించారు. ఆలోక్‌కుమార్, నిరూప రాయ్ దీనిలో నటిస్తున్నారు. శ్రీ శైలేంద్ర చిత్రానికి పాటలు వ్రాస్తున్నారు. శ్రీ సలీల్ చౌదరి వీటికి సంగీత బాణీలు సమకూరుస్తారు. శ్రీ దులాల్ గుహ స్వంత కథకు ఆధారంగా చాంద్ ఔర్ సూరజ్ చిత్రం నిర్మించబడుచున్నది శ్రీ బాబూరాం మిశ్రా దీనికి సంభాషణలు వ్రాస్తున్నారు.

ఏప్రిల్ ఫూల్

మనోజ్ ముఖర్జీ యీస్టుమన్ కలర్ చిత్రంగా నిర్మిస్తున్న ఏప్రిల్ ఫూల్ చిత్రంలో సాయిరాజాను నాయక పాత్రను నిర్వహిస్తున్నది. ఈ చిత్రం షూటింగ్ ఫిల్మిస్తాన్ స్టూడియోస్‌లో యిటీవల ప్రారంభమైనది. విశ్వజిత్ దీనిలో నాయక పాత్రను నిర్వహిస్తున్నారు. దీనికి శైలేంద్ర హసర్ శైలేంద్ర వ్రాసిన పాటలకు శంకర్, జైకిషన్‌లు సంగీతబాణీలు కూరుస్తున్నారు.

"సంజ్ ఔర్ సవేరా"

ఎస్. జె. ఫిలిం సువారి "సంజ్ ఔర్ సవేరా" చిత్రానికిచెందిన తొలిపాటలు శంకర్ జైకిషన్‌లచే రికార్డు చేయబడినవి. ఈపాటలు మహ్మద్ రఫీ సుమన్, హేమ్మాడి పాడినవి. శైలేంద్ర హ్రస్ శైలేంద్ర యీచిత్రానికి పాటలు వ్రాశారు. సంజ్ ఔర్ సవేరా చిత్ర దర్శక నిర్మాతలు శ్రీయుతులు హృషీకేశ్ ముఖర్జీ సెవంత్‌లాల్ షా. దీనిలోమీనాకుమారి, గురుదత్తు, మహమూద్ (సోచేవవాల్ ఫేమ్) సుభాకోచే, మనోమోహన్ కృష్ణ మొదలైన వారు నటిస్తున్నారు. శ్రీదువటర్జి వ్రాసిన కథకు ఆధారంగా యిచిత్రం నిర్మించబడుచున్నది, జగదీశ్ కన్వాల్ సంభాషణలు వ్రాశారు.

దీవానా

అనుపమ్ చిత్రావారి "దీవానా" చిత్రంలో రాజ్‌కపూర్, సాయిరాజాను ప్రధాన భూమికలు నిర్వహిస్తున్నారు. శ్రీ మహేష్ దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. ఆయనే చిత్రానికి కథవ్రాశారు. కమల్ కపూర్ హీరాలాల్, సలీం, మొదలైన వారు కూడ యిందులో నటిస్తున్నారు. దీవానా చిత్రం యీస్టుమన్ కలర్‌లో నిర్మించబడుచున్నది.

బిన్ బాదల్ బర్సాత్

ఉత్తం చిత్రావారి బిన్ బాదల్ బర్సాత్ చిత్రం షూటింగ్ గురుదత్తు స్టుడియోస్‌లో చురుకుగా సాగుచున్నది. శ్రీ జ్యోతి స్వరూప్ దీనికి దర్శకత్వం వహిస్తున్నాడు. దీనిలో విశ్వజిత్, ఆశాపరేఖ్ ప్రధానపాత్రలు

జిల్లాల వార్తలు

నుస్తులాపురము ఉపాధ్యాయ సంఘం

నుస్తులాపురం, డిసెం 25

నోటపల్లి మాధ్యమిక పాఠశాలా వరణంలో నుస్తులాపురం సెక్టరు (కరీంనగరము జిల్లా) రాష్ట్రోపాధ్యాయ సంఘ యెన్నికలు యిటీవల జరిగినవి.

కె. నాగభూషణము, అధ్యక్షులు వెంకట దుర్గయ్య ఉపాధ్యక్షులుగా యస్. బ్రహ్మయ్య, కార్యదర్శిగా పి శంకరయ్య సహాయకార్యదర్శిగా కె. వి. రాజు కోశాధికారిగా యేకగ్రీవముగా యెన్నుకోబడిరి.

విద్యార్థులశ్రమదానంతో రెండు ఫర్లాంగులరోడ్డునిర్మాణం

దేవరకొండ, డిసెం 25

దేవరకొండ హైస్కూలు విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి శ్రీ లక్ష్మారెడ్డి (హెడ్ మాస్టరు) అధ్యర్యము 15 దినాలు క్రమించి హైస్కూలుకు సుమారు రూ 1500 విలువగల రెండు ఫర్లాంగుల రోడ్డు తయారు చేశారు. విద్యా కమేటి ప్రసిడెంటు శ్రీ కొండలు రావు కలెక్టర్ అల్లా యార్ ఖాన్‌లు శుభకాంక్షలు తెలిపారు. ప్రతి స్కూలులో యిదే విధముగా పనిచేసినచో-దేశము చాలా అభివృద్ధి కెక్కగలదనికోనియాడారు.

గొట్టిపాటి బ్రహ్మయ్య గారి జన్మ దినోత్సవము

పామర్రు, డిసెం 25

భారతీ సమితి ఆధ్వర్యమున ఇటీవల శ్రీ దత్తాత్రేయ విద్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులయిన శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య జన్మదినోత్సవం జరిగింది. శ్రీ టి. వీరాంజనేయులు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు కోగంటి దుర్గామల్లి కార్జున రావు, చాగంటి శరభయ్య గార్లు శ్రీ బ్రహ్మయ్య చేయుచున్న దేశసేవను గొనియాడి జోహారులర్పించారు.

పిప్పరలో రు.116 సేకరణ

పిప్పర, డిసెం 25

పిప్పర గ్రామంలో ప్రజలంతా జాతీయ రక్షణనిధికి రు. 116 లు వసూలు చేసి కొత్తఢిల్లీలోని రిజర్వు బ్యాంకుకు పంపారు.

తిరుపతి వెంకటరమణ ప్రార్థన

ఓ వీడుకొండల తిరుపతి వెంకట రమణ

తిరుపతి వెంకటరమణ !
నాధ్వనివినగానే ఘలు ఘలని ఎగురు కొనుచు
నా యెదుట వచ్చి నిలుచుకొన్నావు కదరా
నీ మౌనభాషణలు ఈ ప్రపంచములో నేనెవ్వ
ఎవరు తలచుకున్నారురా
తెలిసిన తెలియనటులు నటించినటించి
ఈ ప్రపంచ మార్గమే దుర్మార్గానికి మారుచున్నారురా
నీ చేతుల బలము వాచేతులలో ఒప్పగించి
నా సర్వశక్తి సద్వినియుక్తి మరియు బుద్ధిసిద్ధి
యత్నాలు సఫలము చేయవయ్య
నీనామాలు తప్ప నీకండ్ల దర్శనము
నా యొక్క నికితప్ప యెవరికి
ప్రాప్తము లేదన్నాదయ్య
అందుచే ఈ ప్రపంచ చిమ్మ చీకటి నీ దృష్టి జ్యోతి
మార్గము ద్వారా సన్మార్గము సఫల జయము చేయవయ్య
భగవన్ భక్తుడగు నారదముని
శేషాద్రిని
దామడచే నన్ను కృపచూడవయ్య

—శ్రీ బి.వి.యస్. అయ్యంగార్

120 మీటర్ల ఎత్తుకు నీరు

కొత్తకాలువ నిర్మాణం

ఒడెస్సా, డిసెం 25

డ్నెస్టర్-నల్ల సముద్రం కాలువకు బ్లూ ప్రింట్లు తయారయ్యాయి. నల్ల సముద్రతీరంలోని స్టెప్పీలలో అతి పెద్ద కాలువగా వుండగల యీ కాలువ మొదటి విభాగం 80,000 హెక్టర్ల భూమికి నీటిని సరఫరా చేస్తుంది.

శక్తి వంతమైన పంపులు డ్నెస్టర్ నుండి నీటిని 120 మీటర్ల యెత్తు వరకు పంపుతాయి. టెలి మెకానిక్ కంట్రోలు వ్యవస్థ పొలాలకు ప్రతి సెకెండుకు 10 క్యూబిక్ మీటర్ల నీటిని అందజేస్తూవుంటుంది.

వచ్చే వసంతకాలంలో యీకాలువ నిర్మాణం ప్రారంభమవుతుంది.

జపానరాజధాని టోకియోలో వాకీ ఫిలిం స్ ద్వారా జనవరి 1 వ తేదీన విడుదలవుతున్న కళాప్రపూర్ణ థియేటర్స్ వారి "ఇరుగు-పొరుగు" చిత్రంలో నాయకీ నాయకులు కృష్ణకుమారి, ఎన్.టి. రామారావు. రేలంగి, సి. ఎస్. ఆర్. గుమ్మడి, సంధ్య, నిర్మల, బాలయ్య, బాలకృష్ణ కూడా నటించిన యీ చిత్రములో నాగయ్య, టి. ఆర్. రాజకుమారి, జానకి, ఇ. విజయలక్ష్మి, గిరిజ గెస్టు ఆర్టిస్టులుగా పనిచేశారు. మాస్టర్ వేణు సంగీతదర్శకత్వాన ఈ చిత్రానికి పాటలు ఆరుద్ర, కొసరాజు-మాటలు కొండేపూడి వ్రాశారు.

పచ్చ పచ్చగ పెరిగిన పైరు కొన్నపంట.

పైరుజొన్న ఎక్కువదిగుబడి సాధించండి!

ఆంధ్రప్రదేశ్‌లో జొన్న ఎక్కువగా వర్షాధారముగనే పండించబడుతోంది. నల్లగుములలోను, లంకభూములలోనూ పైరు (రబి, హింగారి) శాలపు పైరుగా పండించబడుతోంది. అలాగే నీరుపెట్టి తోటభూములలో "రబి" శాలమందునూ, వేసవిలోనూ పండించబడుతోంది. ఎలాపండించినప్పటికీ పరిణామసాగుపద్ధతుల నవలంబించినపుడు జొన్నపైరుఎక్కువ దిగుబడులనిస్తుంది. సంవత్సరానికి 20 అంగుళాల కంటే తక్కువగా వర్షాలు కురిసే ప్రాంతాలలో కూడా మంచి జొన్న పైరును పండించవచ్చును.

అనేక రకాల నేలలలో జొన్నను పైరుచేయవచ్చును. కాని నీరు నిలువయుండకుండా, చక్కగా వారబోయే అవకాశంగల ఎర్రగరుములందును, నల్లగరుములందుమా జొన్న చక్కగా పైరయి, ఎక్కువ దిగుబడులనిస్తుంది.

జొన్నమొక్కల వేళ్ళు నేలలోపలకు లోతుగాపోవు. అవి పైనేలకు మాత్రమే పరిమితమై వుంటాయి. అందుచేత పైనేలను మాత్రమే బాగా దున్ని పదునవచేటట్లు చేయాలి.

పైరుజొన్నకు పొలంతయారు:

నీరు పెట్టకుండా పండించే జొన్న పైరుకుగాను, మూడు సంవత్సరాల కొకసారి పొలాన్ని లోతుగాదున్నాలి. మధ్యరకపు భూములు, బరువైన భూములలో కలుపుమొక్క లేవీ లేనపుడు వాటిని లోతుగాదున్ననవసరం లేదు. వర్షాకాలంలో రెండులేకమూడు సార్లు గుంటక తోలాలి. అపుడు వేలలో తేమ అక్కట్టుకొని వుంటుంది. కలుపు మొక్కలంతగా పుట్టవు.

వెట్టెంబరులోకురిసే వర్షాలకుముందు పొలంలో అక్కడక్కడా, చిన్న చిన్న గుంతలు తవ్వుకోవలసిగా. పారలతో గాని తీసిన, అరుంతలలో నీరు నిలకట్టబడివుంటుంది. ఆతర్వాత యీనీరిక్కి పోయిన ఆతేమపైరుకెంతో ఉపయోగపడుతుంది.

ఎకరాకు అయిదు బండ్లచొప్పున పశువుల ఎరువుగానీ కంపోస్టు ఎరువుగానీ పొలమంతా వర్షపుదెట్టు చల్లి, అది పూర్తిగా పొలంలో కలిసిపోయేటట్లుచేయాలి.

పైరు జొన్న ఎక్కువగా వర్షాలంటే పువాస(ముంగారి) శాలమందు పొలంలో ఎట్టిపైరునూ పండించరాదు. కాని మధ్య మధ్య గుంటకగుంతలోలిన అందుకలువు మొక్కలు పుట్టకుండా వుంటాయి. అతర్వాతకొయ్యదుంగను లాగించిన మట్టి చక్కగా పొక్కుకొని కనుమరుగైపోతుంది. అంతేగాక మట్టదువును గింజలతోయే ముందు 18 అంగుళాల "మార్కరు" పనిముట్టును పొలానికడ్డ గీసినిలువుగా లాగించిన గుర్తులు పడతాయి.

విత్తులు:

"మార్కరు"ను లాగించినపుడు అడ్డంగా నిలువుగా పదినగుర్తు గీతలు కలిపినతోట జొన్న విత్తనాలను చల్లాలి. అటవల అయిదారంగుళాల వెడల్పున, రెండంగుళాల లోతున పారుచేసి అందు ఎనిమిదిలేక పదివిత్తనాలనువదిలి వాటిని మట్టితోనే కప్పివేయాలి. ఈవిధంగా విత్తనానికి ఎకరాకు 10 లేక 12 పౌనుల విత్తనాలు కావలసి వుంటాయి.

ఎంచిన మేలురకపు సంకరడాలు:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ శాఖవారు, అయా ప్రాంతాలకు సరిపడిన ఎంచిన మేలురకపు సంకరడాలను విడుదల చేశారు. ఈవన్నీ కరడాలు మామూలుగా రైతులు పండించే దేశీయ జొన్న రకాలకంటే ఎక్కువ దిగుబడినిస్తున్నాయి. పైరు(హింగారి) కాలంలో పైరుచేయడానికి "యస్ 47-3" తె. 5, నె. 41. జి. 2, పాం. 1, అను రకాలుమంచివి.

ఒత్తుగానున్నచోట పలుచన చేయుట:

పైరు విత్తిన 15 రోజులకు ఒత్తుగానున్న చోట్లనుండి, అంటే ఒక్కొక్క కుదురు లేక పాదులో నాలుగైదు మొక్కలకంటేఎక్కువగా నున్నచోట వాటిని పీకివేయాలి. ఆతరువాత వారమురోజులకు ఒక్కొక్క కుదురులో బాగానేవుండగా పెరిగే మొక్కలు రెండింటిని మాత్రముంచి మిగతావాటిని పీకివేయాలి. అంటే పైరు విత్తిన మాసంరోజుల లోపల ఎక్కువగానున్న మొక్కలను పీకివేయుట పూర్తిచేయాలి.

ఎరువులు:

నీరుపెట్టి పండించే జొన్నపైరుకు ఎకరాకు 40 పౌనుల నత్రజని, 20 పౌనుల భాస్వరాన్లమూ యిచ్చే ఎరువులను వేయాల్సి వుంటుంది. అయితే భాస్వరాన్లముచ్చే సూపరుఫాస్ఫేటు ఎరువును మాత్రం పశువుల ఎరువులేక కంపోస్టు ఎరువుతోకలిపి దున్నకంలో వేయుట మంచిది.

నత్రజనిని అందజేసే అమ్మోనియం సల్ఫేటులాంటి ఎరువులను, రెండు మోతాదులలో వేయాల్సివుంటుంది. రెండోసారి కుదుళ్ళలో ఎక్కువగా నున్న మొక్కలనుపీకి పలుచనచేసే సమయమందు మొదటిమోతాదు, అతర్వాత ఒక నెల రోజులకు రెండవ మోతాదు వేయాలి. అయితే యీ ఎరువులను మొక్కల కుదుళ్ళలోవేసి పూర్తిగా కలిపివేయాలి.

నీరు పెట్టకుండా పండించే జొన్న పైరు కి ఎరువులు వేయనవసరం లేదు.

పైపాటులేక అంతరకర్షణ:

కుదుళ్ళలో ఎక్కువగా నున్న మొక్కలనుపీకే ప్రక్రియ పైపాటుతోనే యాల్సివుంటుంది. వేళ అంతరకర్షణ, లేక కలుపుతీయడం ఎక్కువగా పెరిగినా మరల రెండుసార్లు పైపాటుచేయుటమంచిది. లేని పక్షంలో మొత్తంమీద రెండు సార్లు పైపాటుచేసిన సరిపోతుంది.

గొర్రుతో విత్తుట

జొన్న విత్తనాలను గొర్రుతో కూడా విత్తవచ్చును. అయితే వరుసల మధ్య 18 అంగుళాలుండునట్లుగా విత్తాలి. అంతేకాక గొర్రుతో విత్తునపుడు నేలలో తేమవుండాలి.

విత్తిన 15 రోజులకు వరుసలలో ఒత్తుగా మొలిచిన మొక్కలను కొన్నిటిని పీకివేయాలి. అంటే 8 నుండి 9 అంగుళాలకొక మొక్కచొప్పునఉంచి మిగతావాటిని పీకివేయాలి. ఆ తరువాత 10 రోజులకు 12 అంగుళాలకొక మొక్కచొప్పున మాత్రమేవుంచి మిగతావాటిని పీకివేయాలి. నాగటి చాలులో వాగలివెనుక విత్తిన పైరుకు వేసినట్టి మాదిరిగానే, గొర్రుతో విత్తిన పైరుకుకూడా ఎరువులు వేయవచ్చును. అయితే నాగటివెనుక అక్కడికట్టి, ఎరువును దానిద్వారా వరుసలమధ్య పడేటట్లు వేయవచ్చును.

వేసవికాలపు జొన్నపంట

వేసవికాలంలో నీటి పారుదలక్రింద జొన్నను చోట్ల జొన్న వేయిస్తారు. ఒక పారి మామూలు పారుతో దున్ని, ఆతరువాత ఆ పొలాన్ని రెండు, మూడుసార్లు గొర్రుతో దున్నినమంచి పదునవచ్చును.

ఎకరాకు అయిదుమంది పరిణంద్ల పశువుల ఎరువునువేసి కలియదున్నాలి విత్తుటకుముందు ఎకరాకు 120 పౌనుల సూపరుఫాస్ఫేటు, 100 పౌనుల అమ్మోనియం సల్ఫేటువేసిన మంచి దిగుబడి లభిస్తుంది. విత్తిన తర్వాత కూడా వెలరోజులకు మరో మోతాదుగా 100 పౌనుల అమ్మోనియం సల్ఫేటు వేయవచ్చును.

నాగటి చాలులో 12 అంగుళాల ఎడంలో విత్తనాలను వరుసలుగా పోవాలి. ఆతరువాత పొలాన్ని మట్టంచేసి, అరడుగుల వెడల్పుగల పారు టి మళ్ళను తయారుచేయాలి ఆ మళ్ళకడ్డంగా నీటి పారుదలకుగాను చిన్న బోదెల నేర్పాటుచేసి, వాటి ద్వారా మళ్ళకు ఎదిమిది లేక పదిరోజుల కొకసారి నీరుపెట్టాలి.

ఇక మిగతా పనులు అంటే పైపాటు వగైరా-పైచికాలపు జొన్న పైరుకు చేసినట్లుగనే చేయాలి.

చీడపురుగుల తెగుళ్ళ నివారణ

జొన్న పైరును వచ్చే ముఖ్యమైన తెగుళ్ళ గురించి, వాటి నివారణ గురించి తెలుసుకునే దుక్కు-'మల్లి' అనే పదాన్నలోక్తి కలుగుతుంది. దాని నివారణ గురించి తెలుసుకుందా!

మల్లి:

ఇదొక మొక్క, అది దాదాపుతటి ఆవరణ పరిపాటి చుకోలేదు. అంటుచే జొన్న మొక్కల నేళ్ళను మల్లి మొక్కలుగట్టి, జొన్న మొక్కల కాహారం అందకుండా చేస్తాయి. ముఖ్యంగా జేకక భూములలో వీటి బెడద మరి ఎక్కువగా వుంటుంది. వరకుండా అనేకసార్లు కలుపుతీసిన మల్లి మొక్కలు పూర్తిగా నాశనం చేయవచ్చును. లేదా 0.1 శాతం "2, 4-డి (పెర్నాక్సోన్) అనే మందును నీటిలో కలిపి ఎకరాకు 100 గాలన్లు చొప్పున చల్లి యీ మల్లి మొక్కలను నాశనం చేయవచ్చును.

చీడపురుగులు!

మొవ్వతొలుచు పురుగు:

ఈ క్రిమిమలి తెలుపు రంగు ఉంటుంది. ఈ పురుగు మొవ్వుగా తొలిచి లోనికిపోతుంది. దానితో ఆ మొక్క చచ్చిపోతుంది. కాండం లేద, యితర భాగాలమీద అక్కడక్కడా ఈ పురుగులు తొలిచిన రంధ్రాలు కనిపిస్తాయి.

నివారణకుగాను, ఈ పురుగులు పట్టిన మొలకలను ఎప్పటికప్పుడు పీకి తగులబెట్టాలి. ఆ మొక్కల మోళ్ళను పీకివేసి తగులబెట్టాలి. జొన్న జాడును అలాగే కట్టలుకట్టి దాని పనులకు మేపేదానికంటే, వాటిని ముక్కలుగా తరిగి నిలువచేసిన యీ పురుగులు బయటపడి చనిపోతాయి. లేక పైరు మీద, 0.25 శాతం డిడిటిసిగానీ, లేక 0.08 శాతం ఎండ్రిని మందునుగానీ ఎకరాకు 35 నుండి 40 గాలన్లు చల్లాలి.

మిటారీ దండుపురుగు

ఈక్రిమి నాత్రిపూట బయలుదేరి మొక్కల ఆకులను విపరీతంగా తింటుంది. ఈక్రిమి నున్నగా, బొద్దుగా మరియు అపకుచ్చరంగులో ఉంటుంది.

నివారణకుగాను పాయంత్రంపూట 5 లేక 10 శాతం బి హెచ్ సి మందు పొడిని ఎకరాకు 20 నుండి 30 పౌనుల చొప్పున చల్లాలి. లేదా నీటిలో కలిసే 50 శాతం బి హెచ్ సి మందు పొడిని 25 గాలన్లకు ఒక పౌను చొప్పున కలిపి, పైరుపై పిచికారీ చేయాలి.

రెక్కలులేని దక్కలి మిడుత:

ఈ మిడుత మొత్తం లేత మొక్కల నన్నిటిని తన బాట్టగా పెట్టుకుంటుంది.

నివారణకుగాను లేత మిడుతలమీద 5 శాతం బి హెచ్ సి పొడిని, ముదురు మిడుతలమీద 10 శాతం బి హెచ్ సి మందుపొడిని చల్లాల్సి వుంటుంది. లేదా 10 పౌనుల 50 శాతం బి హెచ్ సి మందుపొడిని 90 పౌనులు ఊకతోకలిపి ఎరమందును తయారుచేసి పొలంలో అక్కడక్కడా వుంచాలి. ఈ మందును తిన్న మిడుతలు చనిపోతాయి.

గొంగళిపురుగులు:

లేత జొన్న మొక్కలను యీ పురుగులు తిని ప్రతుకుతాయి. వీటి నివారణకుగాను 5 లేక 10 శాతం బి హెచ్ సి మందుపొడిని చల్లవచ్చు. లేక "డ్రైటో సిలికేట్" అనే మందును బజారు మన్నుతో 1.6 నిష్పత్తిలో కలిపి ఎకరాకు 25 నుండి 30 పౌనుల చొప్పున కలపాలి. లేక 0.025 శాతం పారాథియాను మందును చల్లాలి.

వెన్నుపురుగు:

దీనినే వేనుపురుగు, అగ్నిపురుగు అనికూడా పిలుస్తారు, పాలుపోసికొనే కంకుల లోపలి గింజలనువట్టి అందలి రసాన్ని పీల్చుకుంటాయి యీ పురుగులు. దాని ఫలితంగా తప్పకుండా మనకు దక్కుతాయి.

నివారణకుగాను 5 లేక 10 శాతం బి హెచ్ సి మందుపొడిని ఎకరాకు 20 నుండి 25 పౌనుల వరకు చల్లవచ్చును.

మసితెగులు:

దీనినే కాటుక తెగులు అనికూడా పిలుస్తారు. ఈ తెగులు రెండు రకాలు. అందొక తెగులు మూలముగా కంకులలోని గింజలన్నీ కాటుపలాంటి మసితో నిండి పడివుంటాయి. ఒక్కొక్క గింజలో కొన్ని లక్షల రోగ బీజాలుంటాయి.

ఇక రెండోరకపు మొక్కలు గిడసబారిపోతాయి. గింజలకుబదులు వాటి నుండి పొడుగాటి మసితిత్తులు బయటపడతాయి. వీటిలో లక్షలాది రోగ బీజాలుంటాయి. ఈ రోగ బీజాలు గాలికి తేలికగా కొట్టుకుపోయి ప్రక్కలనున్న పొలాలలోని జొన్న పైరుకంటుకుంటాయి. "జాతెడకోతి వనమెల్లా చెరచినటుల" ఈ బీజాలు చుట్టుప్రక్కలనున్న పైరులనంటుకొని మరుసంవత్సరమా పొలంలో యీ తెగులు మరితీవ్రమవుతుంది.

ఈ తెగుళ్ళు విత్తనాలద్వారా వ్యాపిస్తాయి కాబట్టి, విత్తనాలకు మందుపెట్టిన శుద్ధిచేసి విత్తుటమంచిది. ఇందుకుగాను మొత్తం ఎకరపుపొదిని 16 పౌనుల విత్తనాలకు ఒక పౌను (2 1/2 తులాలు) చొప్పున కలిపి, అతర్వాతనే చల్లాలి.

ముద్దులాలికే బొద్దుగా పెరిగిన పైరు జొన్నకంకులు.

మాతృభూమి పిలుపు

శ్రీ బి. ఎన్. శర్మ

అది బహు పేతిగ్రం. మహాభారత యుద్ధ రంగం.

ఆదర్శ నియ్యాలనికీ, అవినీతికీ జరిగిన పోరాటానికి నిర్ణీతమైన ధర్మ యుద్ధం అది. న్యాయాన్నీ, సత్యాన్నీ అణచివేయడానికి అసుర శక్తులన్నీ మోహమ్మదులుగా విజృంభించాయి.

ధర్మరక్షణార్థం పుత్రిక్షేత్రం కావాల్సి వచ్చింది పైనికశక్తి. సమరాంగణం అంతా పైనిక పటాలాలతో నక్కమతమౌతున్నది. ఎటుచూచినా పైనిక కోలాహలం. అది కోలాహలం మల్లె చొచ్చుకవస్తూన్నట్టున్నది.

శక్తి బలం కలిగించే శంఖారావం తానికి యోధులంతా తన్మయత పడుతున్నారు.

భీష్ముడు శంఖాన్ని పూరించాడు గగనభేరి శంఖారావంతో రణరంగం కంపించిపోయింది. కౌరవ సేనలనుండి వలువేవుల రణభేరీలు మోగాయి. సమరోత్సాహంతో సైన్యమంతా పున్నాదికమైంది. పాండవమధ్యముడు అర్జునుడు. ఆతడు వీరుడు; శ్రేష్ఠుడు, ఆతని రథసారథి శ్రీ కృష్ణుడు. సమరాన్వేషణాన్ని స్వాగతపరుస్తూ సారథి పాంచజన్యాన్ని గట్టిగా పూరించాడు

యుధిష్ఠిర ప్రభృతులు, పాండవ పక్ష వీరులంతా రణభేరిని మోగించారు. రణచండిని మేల్కొలిపారు. సైన్యాన్ని పుత్సాహపూరితుల జేశారు,

ఆగగన భేరి మహాధ్వనితో భూనభోంతరాళాలు ప్రతిధ్వనించాయి ధార్తరాష్ట్రుల హృదయాలు వణికిపోయాయి,

కాని అంతమాత్రానికి భీష్మాదియోధులు భయభ్రాంతులయ్యారని కాదు. వారంతా వీరాతి వీరులు, రణచండి ఆహ్వానం వీరుల భయమొందించజాలదు. ధార్తరాష్ట్రులకు మాత్రం యీ మహానాదం భవిష్యత్తును సూచించింది.

పాండవుల అస్త్ర శస్త్రాలతో విచ్ఛిన్నమయ్యే హృదయాలు మాత్రం మహానాదంతో మొదలే విదీర్ణమయ్యాయి,

యుద్ధం మొదలైంది. రెండువేపుల శస్త్రాస్త్రాలు ప్రారంభమైంది. మధవా! రెండు సేనల మధ్యభాగంలోకి మన రథాన్ని తోలుతోనీయి. విరోధులెవరో చూచాలి పరోక్షనుడా సుష్టుబుద్ధి. ఆత్మీయులెవరు? తిండించేది, నేనెవరితో యుద్ధం చేయాల్సివుంటుందో తెలుసుకోవడం అవసరం కదా.

అంటూ అర్జునుడు కృష్ణునితో అన్నాడు "పాండవుల్లో కల్లాచేసే వీరుడ్డి, నాపైనే అందరూ ఆశపెట్టుకొని వున్నారు శత్రువులలోని ముఖ్యమైన యోధులందరూ నాతోనే పరిపంప బడుతూ"రనే ఆంతరంగిక భావాన్ని అర్జునుని అపేక్ష సూచిస్తున్నది.

అపేక్ష పుట్టినంతవరకు అర్జునుని హృదయం క్షత్రియ భావంతోనిండి వుండింది, దౌర్బల్యాన్నిగాని, దయకిఅతని హృదయంలో అణుమాత్రమైనా కొచ్చే అవకాశం లేకుండింది.

ప్రసిద్ధ వీరశ్రేణులనేకులు శత్రు పక్షంలో చేరివుండిరి. వారందరిని హతమార్చి అఖండ సామ్రాజ్యాన్ని—యధిపతుడు-' అవ్వగలిగా నంటే వుత్సాహంతో అర్జునుడు సవేగుడయ్యాడు.

అర్జునుని హృదయంలో దౌర్బల్యం పోడసూపడం చప్పున గ్రహించాడు శ్రీ కృష్ణుడు. సకల చిత్తవృత్తులూ ఆరగా పోనే దేశ్రేష్ఠుడైనా, యే సమయమ దైనా యీ దౌర్బల్యం మనస్సునీ, చిత్తాన్నీ లోబరుచుకోవటం తప్పక.

అది కేవలం మనోష్టమేకాదు, పాండవుల సర్వనాశనానికి అతకలు చల్లుతుందని పాండవ నిశ్చయించాడు.

సేవ్యక్రోధులు అంతరైన సప్రియ జనుల కెదుట. విరత యోధులంతా దృగ్గోచరమయ్యే నీలక స్థలంలోరథం ఆపివేయటానికే కారణ .

"కురువ శ్రేష్ఠులనీ, పరుపూజితి వారలనీ-అ వరికీ చూడాలా"

అంటూ శ్రీ కృష్ణుడు అర్జునుని దృష్టిమరల్చాడు.

స్వయంగా అర్జునుడు పరువరికి యుండు వ కాశకాతడు గౌరవార్హుడు. ఇది విస్మరించ నిల్లేని విషయం.

అర్జునిడు రణ కేళాన్ని చూచాడు. అ కరుణ తన అన్నయులే, నవ లసువారే. బాల్య కేళిసి మెలిసివుండిన బంధువులు కనపడ్డారు

ఎక్కువ దిగుబడి:

పైన సూచించిన ప్రకారం పైరు పాలంలో పండించే జొన్న కంటే సాధించగలిగే, నేటి విత్తనాలలో ప్రతి రైతు కృషి చేయాలి తద్వారా అధికదిగుబడి పొందగలిగి యితర పంటలపై ఆసక్తి పడకుండా చేయుటకు వీలవుతుంది. ఆ తీరు ఎక్కువ కలిగి పాలన్నిటిద్వారా రైతు తన ఆదాయం పెంచుకోగలుగుతాడు.

తన వారమన్న వారి శత్రువులుగా తేలారు.

ఈ కృష్ణుడు శ్రీ కృష్ణుని వచనాలని పరిశీలిస్తే వానిలైనా, వానిలా భీకరం, వాని గూఢార్థ అంతాహ్వానయత్న లీనమైంది.

దృగ్గోచర అవుతున్న కృష్ణాన్ని చూడలేక విషాదగ్రస్తుడయ్యాడు. అర్జునుడు.

విషాదం మొదలు అతని చిత్తాన్ని కొంటే కారణం గ్రహించాలి. అకస్మాత్తుగా ఆవరించిన యీ విషాదాన్ని సమర్థిస్తూ ప్రకటించారు కొందరు. దానితో సంతృప్తులుగాక శ్రీ కృష్ణుడు దుర్మార్గగామి అనీ, అధర్మానుమోదకుడనీ నిందించారు.

క్రీస్తీయానిటిశాంతి భావం, బౌద్ధ ధర్మంలో అహింసా తత్వం, శైవ వైష్ణవ సాంప్రదాయంలో ప్రేమ భావం-వీనినే శ్రేష్ఠతర ధర్మాలని అనడం కద్దు.

యుద్ధ . నరసంహారం పాపం; భ్రాతృవధ, గురుహత్యమహాపాపంగా లెక్కిస్తారు కొందరు.

దీన్నే ఆధారంగా పెట్టుకొని శ్రీ కృష్ణుని గురించి అనుభవమైన నిర్ణయం చేయడానికి సాహసిస్తారు.

వాని యిని అన్నీ ఈనాటి విపరీత నిర్ణయాలు. ద్వాపర యుగంలో యీలాంటి విచారాలు మహావీరులైన పాండవుల హృదయంలో మట్టుకి పుట్టకపోవడం సహజం.

అహింసాతత్వం శ్రేష్ఠమా లేక యుద్ధం, నరహత్య, గురు హత్య, భ్రాతృహత్య మహాపాపమా? పాపం నుండి దూరముండడానికి యుద్ధాన్ని మానుకోవడం ఉచితంకాదా?

ఇలాంటి సందిగ్ధ వస్థగానీ, అనుమానాలుగానీ. సందేహాలుగాని అర్జునుడిలో పుట్టినట్టు అతని మాటలనీ తెలపడం లేదు.

గురుహత్య కన్న విముఖవృత్తి అవలంబించడం శ్రేష్ఠం అని అర్జునుడన్నాడు; బంధువుల వధలో మహాపాపం అనుభవించాల్సి వుంటుందని కూడా అన్నాడు.

ఈ విధంగా నిష్కర్షతో అనడానికి కర్మస్వభావాన్ని చూచినా కర్మ ఫలితాన్ని దృష్టియందుంచుకొనే.

అందుకే కర్మ ఫలితాన్ని, గమనించినా కర్మ స్వభావాన్ని బట్టిదాని వుచితానుచితాల నిర్ణయించాల్సిందని శ్రీ కృష్ణుడాదేశించాడు. కేవలం అర్జునుని విషయంలోగాదు మనకంద రికిదే మహాసందేశం. ఇది మహా అమూల్య రహస్యం.

పాండవులతో యేర్పడిన యీ యుద్ధం అర్జునుని మొదటిదేమీగాదు. అనేకం జరిగాయి; వాని యిలాంటి సందేహం, విషాదం పుట్టినట్టు లేదు. శ్రీ కృష్ణుని యిచ్ఛతో యీ అతరిగా పుత్సాహం పుట్టుకవచ్చడం కలిగింది.

మానవ జాతి సంబంధమైన అనేక అతిప్రబల ప్రవృత్తులు, క్షత్రియ శిక్షణ, పున్నతా కాంక్షలద్వారా వచనాభూమై, అంధమై అర్జునుని హృదయంలోనుత్పన్నభావంతో ఆవిర్భవించాయి,

కేవలం సంగ్రహంతో చిత్తశుద్ధికాజాలదు. నిశేనం నిశుద్ధబుద్ధి సాయంతో సంయమ ద్వారా చిత్త శుద్ధి సిద్ధిస్తుంది.

నిగ్రహవృత్తి, తత్వావలోకనం యీ జన్మలో సంభవం కాకున్నా మరో జన్మలో ఒక వాడు చిత్తద్వారా సుదీర్ఘకాలమిడన నిశ్చయ దాని ఆయనోనే సమస్త కర్మఫలాన్నీ స్వవిజ్ఞాన సానుకూల పథాన్ని అనుసరిస్తాయి.

ఈ జన్మలో దయాధారితులుగా వున్నవారు మరుజన్మలో క్షత్రియులు వుండడానికి కారణం పొసుగున్నది ఈ జన్మలో కామి, దుర్మార్గులుగా వుంటూన్న వారు మళ్ళీ జన్మలో సాధువులుగా, సదాచారి క్రియలుగా యేర్పడవచ్చు.

నిగ్రహశక్తి కూడా వివేకం విశుద్ధ పరిజ్ఞానం వృత్తుల పరిణామం చిత్తశుద్ధి చేసుకోవాలి, ఇదే సమయము.

జ్ఞాన ప్రభావంతో మహాభారత రణరంగం కాకుండా నివారణ మనుభవం.

అందుకే శ్రీ కృష్ణుడు అర్జునుని ఆజ్ఞానాన్ని దూరం చేసి సత్య వివేకాన్ని జాగృత పరచి, అర్జునుని చిత్త శోధనానికి సిద్ధమయ్యాడు.

అవసర దృష్టిని చిత్తం ద్వారా [illegible] పరిశీలించి విశదీకరించి దాని పట్టికి ప్రత్యాఖ్యాన అవసరమేర్పడదు.

అ తర్వాత [illegible] పు టూ [illegible] లు, [illegible] లు [illegible] వృత్తులు [illegible] తోనే [illegible] మోతాయి.

అదే [illegible] విశేషాని విము [illegible] పరిణామం.

శరీరంతని [illegible] మాయతో అర్జునుడు కేవలమూహాన్తమునే అవిశ్వాసుడై పోయాడు. [illegible] మైన ఈ విశ్వరూపం యేర్పడడానికి కారణమైంది.

కెనెడీ, మాక్మిలన్‌ల సమావేశం ఫలితాలు

ఇండియాకు ఆయుధ సహాయం

అమెరికా అధ్యక్షుడు కెనడీ, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ "నసా" అనే చోట కలుసుకున్నారు. అనేక వ్యవహారాలు చర్చించారు. ఆ చర్చల ఫలితంగా తెలుపడ్డ అధికార ప్రకటనలో మనదేశ ప్రస్తావనకూడా ఉంది. చైనా కౌర్జన్యాన్ని ప్రతిఘటించడానికి సర్వసిద్ధంగా ఉండేటట్లు భారత దేశానికి సహాయపడే ప్రమేయముంది. ఈ ప్రకటనలో, దాని సైనిక సహాయం విషయంలో ముందు జాగ్రత్త ముఖ్యంగా వ్యక్తమౌతోంది యీ "నసా" ప్రకటనలో. అమెరికా, బ్రిటన్ దేశాల ధోరణులు ఎలా ఉన్నదీ మనకు ఇదివరకే తెలుసు. ఇప్పుడీ ప్రకటనలో కొత్తగా బయల్పడ్డ దేమీలేదు. అంతకంటే ఎక్కువ మనం ఆశించడంకూడా ధర్మం కాదేమో.

'స్కైబోల్ట్'అనే మారణాస్త్రాన్ని వదులుకోవాలని అమెరికా నిర్ణయించిన దరిమిలా బ్రిటన్‌వారి సైనిక పథకాలు కొంత అవ్యవస్థమయ్యాయి. యీ పరిస్థితి సరిదిద్దడంకోసమే బ్రిటన్ అమెరికా దేశాల నాయకులిద్దరూ 'నసా'లో సమావేశమయిన ముఖ్య కారణం. బ్రిటన్ సూరణశక్తి స్వతంత్రంగా కొంత పెంపొందించుకోవడానికి వీలు- యీ 'స్కైబోల్ట్' అస్త్రాన్ని అభివృద్ధివరుచుకుంటామనుకున్నారు బ్రిటన్ వారు. అసలా అస్త్రాన్నే వదులుకోవాలని అమెరికా నిర్ణయించడంతోటి గొడవలు బయలుదేరాయి.

అందువల్ల నసా సమావేశంలో భారతదేశ వ్యవహారం ప్రధానాంశం కాదు. పరిశీలించిన గొడవలలో యిది ఒకటి మాత్రమే. మన సైనికశక్తిని బాగా అభివృద్ధి చేసుకోవడానికి దీర్ఘదృష్టితో చూస్తే అవసరమయ్యే సాధన సంపత్తి విషయం అమెరికాగానీ, బ్రిటన్‌గానీ ఆలోచించడానికి ఇప్పుడు నిర్ణయం లేదని మొదటినుంచీ కూడా స్పష్టం తెలియన్న సంగతే.

ఈ 'నసా' ప్రకటనలో భారత పాకిస్తాన్ దేశాలు రెండూ పొత్తుకుదుర్చుకుంటాయని ఆశిస్తున్న సంగతికూడ ఉటంకించారు. కాని భారతదేశానికి ఇచ్చే ఆయుధ సహాయంతో ఈ వ్యవహారాన్ని ముడిపెట్టలేదు. అంతే మొత్తం భరతఖండం యొక్క భద్రత

రయ. ప్రేమాది కోమల ప్రవృత్తులకి ఆధర్మం ధర్మసూత్రం కలిగి చి,అజ్ఞానం జ్ఞానవేదంతో ధర్మవేషమైనప్పుడు పరిణామైనకృష్ణ త మోగుణం ప్రజ్వలితమై పవిత్ర వంతంగా నటిస్తూంటుంది అప్పుడే, ఈపరిస్థితి నే, వాడి సాత్విక వృత్తి; నేనే జ్ఞానాన్ని; నేనేధర్మాన్ని; నేనేపరమాత్మునిదూతని; పుణ్యపురుషుణ్ణి; పుణ్యప్రవర్తకుణ్ణి, అనడం వుంటూంది.

అలాంటి విస్తృతమయ ప్రభావంగా గుర్తించాలి. ఆమాయబుద్ధిలో దాగా ప్రవేశించిందని గ్రహించాలి.

ఆ అవిశుద్ధత ప్రభావంవల్లనే బుద్ధిభ్రాంతిపూరితమ్మ "అదినాభార్య నాసోదరుడు; నాతెల్లె; నాస్నేహితుడు; నాబంధువు; నాసఖుడు కొడుకేక కేసుకన్నకుడా వాళ్ళని ప్రేమి చాలి. ఈప్రేమయే పుణ్యమయం. దీనికి ప్రతిఘాతమైన ప్రతివి పాపమే. అనేగాదు అదిఅంతా క్రౌర్యం; అధర్మం, అనడం పరిపాటిలో తూంటూంది.

ఇలాంటి వైస్తవమయ అర్జునుని ప్రతియంగంలో కనపడుతూంటూంది పరిణమిస్తూ.

అందుకే "వశాత్కే విషయం కృష్ణ నచరాజ్యం మధాలిన"

యుద్ధాన "పశాన్నమాత్మనుమి న్నాపి మ్నతోసి మధుసూదన

అ[illegible] తోనే శ్రీరాజ్యాన్ని పోతోనే కిసు మహాకృతా. అర్జునునికి అనాల్సి వచ్చింది.

"నిజంగా అర్జునుని యిభావం మహాన్తరమైంది. ఉదారమైంది. నిస్వార్థపూరితమైంది; ప్రేమపూరితమైంది, కొంతసంయుక్తి ద్వామోహము అనవలసిన్నది.

ఇ తేశాలు రక్తప్రవాహాలతో భోగవిలాసాలు [illegible] దాల అపేక్షలన్న పరాజయం, మరణం, విరక్తులమే వాంఛనీయమంటూ తెలిపిన యంశాన్ని ప్రకటిస్తారు కూడా.

అర్జునుని యీ పరివర్తనకు వరికి [illegible] స్తే యిది మహాఖుర. దౌర్బల్య పూరితం, క్లైబ్యాన్వితంగా తేలకమానదు.

వంశపారంపర్య లేదా సంబంధాలపై యేర్పడిన ప్రేమతోరక్తపాత భయం వల్ల వ్యక్తిగత స్వార్థాన్ని త్యజించడం అనాలి అదిగ మహత్తరమైన, పుణ్యమైన భావంఅతే కాదనుకుంటే ఆర్జునుని మాత్రమే.

[illegible] ధర్మప్రవర్తక స్వార్థ [illegible] వుత్తమోత్తమ భావం. అర్జునునికి అనాల్సి వచ్చింది.

తన వంశక్షేమానికి, తనవాళ్ళపై యేర్పరచుకొన్న ప్రేమ భారత-పాకిస్తాన్ దేశాలు రెండింటికీ కూడా వాడలసిందే-అని పేర్కొన్నారు యీ ప్రకటనలో.

భారత-పాకిస్తాన్ దేశాల మధ్య వుండే సమస్యలు-ముఖ్యంగా కాశ్మీరు వ్యవహారం-పరిష్కారమయితే భారత దేశానికి ఆయుధసహాయం అందజేయడం సుకరం అవుతుంది కన్నభావం అటు వాషింగ్‌టన్‌లోనూ, ఇటు లండన్‌లోనూకూడ ప్రబలంగా ఉందనడానికి వీలు వుందేమో లేదు. భారత-పాకిస్తాన్ దేశాల సమస్యలు పరిష్కారమై, పొత్తుకుదిరితే, చైనామీద యుద్ధ వ్యూహాలకు ఎంతో వీలుగా ఉంటుందనీ, భారతీయ సైన్యాలు అటూ ఇటూ వీలిఉండవలసిన అవసరం తప్పుతుందనీ కూడా అమెరికా, బ్రిటన్ దేశాల అభిప్రాయం.

ప్రస్తుతానికిమాత్రం నిర్విరామంగా మనకు యుద్ధసాధనాలు అందివ్వాలనే ఈ 'నసా' ప్రకటనలో వాగ్దానంచేశారు ఐతే ఇప్పటికి రహస్యా అవుతున్న ఆయుధ సామగ్రిని భారతీయ సైనిక సన్నాహాలలోకి హరాయించుకోవడానికి టప్పటికి ఇంకో కొన్ని నెలల దాకా పట్టవచ్చును అన్నారు. భూమిమీద యుద్ధంచేసే మన సైనిక దళాలకు సంబంధించినంతవరకు అటువంటి పరిమితి వుండవచ్చుగాక. కాని మన విమాన దళాలను ఇంకా ఎంతగానో పెంచే అవకాశం ఉంది. ఆధునిక కాలములోనే కొత్త విమానాలు అవసరము. మనము హరాయించుకోగలము కూడాను. ఐతే నసాలో సమావేశమయిన నాయకుల ఉద్దేశము ప్రకారం ఈ విమానాల వ్యవహారం కూడా దీర్ఘకాల పథకాలను గురించిన నిర్ణయము జరిగినవరకూ తేలకుండా ఉండాలనే. యీ నసా సమావేశములో మన కెక్కువ ఆశాభంగము కలిగించే విషయము ఇదే. విమానాలు మనకు ఎంత అవసరమో వెంటనే శ్రీ కెనడీగాని, శ్రీ మాక్మిలన్‌గాని యోచించకపోవడము నిజముగా కాలవిచారకరం.

(వి. ఐ. ఆర్. పైత్రా కాకు కేంద్ర సౌజన్యంతో.)

....

స్వీకర

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసైకిళ్లు)

డిసెంబరు 25 గురువారం

ఉ: 6-30 సుప్రభాతి విజయవాడ నుండి రికార్డు), 6-35 భక్తిగీతము వివరణ, 6-45 [illegible] 7-00 తెలుగు వార్తలు, 7-15 నేటి [illegible] 7-20 సంగీత శిక్షణ, 7-30 సంగీత పరిచయ కార్యక్రమము, 7-45 [illegible], 8-00 ఆంగ్ల వార్తలు, 8-15 [illegible] 8-30 విజయవాడనుండి, [illegible] సమాప్తి.

మ: 11.40 మధ్యమిక పాఠశాలలకు, 12-10 మధ్యమిక పాఠశాలలకు (రికార్డు), 12-[illegible] కార్యక్రమము దక్షిణపథ [illegible] ఆలిసేన: అర్థరాత్రి [illegible] సమూర్తి విశేషాలు వివరిస్తారు, 1-00 స్త్రీల కార్యక్రమం (రికార్డు), 1-30 లలిత సంగీత: విమలా పద్మనాభన్, 1-45 వినోదాల సంగీతము, 1.50 తెలుగు వార్తలు, 2-00 హైదరాబాద్ ఎ.వి.వి., 2-10 ఉర్దూ వార్తలు, 2-30 హైదరాబాద్ బి.వి.వి., 2.30 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూలో కథల కార్యక్రమం, 7-00 తెలుగు వార్తలు, 7-15 మరాఠీ లోకులకు, 7-30 హైదరాబాద్ బి.వి.వి., 8-30 ఢిల్లీనుండి రికార్డు, 8-45 వినోద సంగీతం, 8.45 అమీర్ హుస్సేన్ ఖాన్: తబ్లా, 8-55 ఢిల్లీనుండి రికార్డు, 9-00 ఆంగ్ల వార్తలు, 9.15 ఉర్దూ వార్తలు, 9.30 సమకాలీన సాహిత్య కార్యక్రమం, 10-30 హైదరాబాద్ బి.వి.వి., 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (8355 కిలోసైకిళ్లు)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ.వి.వి., 7-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (8121 కిలోసైకిళ్లు)

8-00 హైదరాబాద్ ఎ.వి.వి., 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసైకిళ్లు)

మ: 11-40 హైదరాబాద్ ఎ.వి.వి., 12-10 వయోలిన్ : నిలయ విద్యార్థులు, 12-30 హైదరాబాద్ ఎ.వి.వి., 1-00 వి. లక్ష్మి 1-30 హైదరాబాదు ఎ.వి.వి., 2-00 వాతావరణ సూచన, వి. లక్ష్మి 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసైకిళ్లు)

సా: 6-00 హైదరాబాద్ ఎ.వి.వి., 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 సంగీతోత్సవము 9-00 అంగ్ల వార్తలు 9-15 [illegible] సంగీత: అబ్దుల్ వహీద్ ఖాన్: పాడుతా తీయగా, 9-45 [illegible] 10-00 వి. లక్ష్మి 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

యునైటెడ్ సోషలిస్టు శాసనసభ పార్టీ ఏర్పాటు

పి. ఎస్. పి. యు. సి. కార్యవర్గం హర్షం

లక్నో, డిసెం 25

ఉత్తరప్రదేశ్ విధానసభలో యునైటెడ్ సోషలిస్టు శాసనసభా పార్టీ ఏర్పాటు పట్ల ఉత్తరప్రదేశ్ ప్రజా సోషలిస్టుపార్టీ కార్యవర్గము హర్షం వెల్లడించింది.

నిన్నటికిన్న యీ సమావేశానికి శ్రీ ఉదితనారాయణశర్మ అధ్యక్షత వహించారు. ఆరిండియా ప్రజాసోషలిస్టుపార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ ప్రేంకాషిన్, ముఖట్ బిహారీలాల్, ఫరీద్ అన్సారీలుకూడా పాల్గొన్నారు.

లాహోర్‌కు రష్యా విమానాల

